
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 335, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 10 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే: ట్రంప్



1983 తర్వాత ఇదే తొలిసారి

నెలల తరబడి ఉండదు

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమంటున్నాయి.

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. అయితే ఈ ధరల పెరుగుదల కేవలం మిగతా 2లో

## 72 గంటల కాల్పుల విరమణ ప్రకటించాలి



ఫిబ్రవరి 5 నుంచి నిరంతర కృషి.

ప్రజా శాంతి పార్టీ అధినేత, గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక శాంతి సమావేశాన్ని నిర్వహించారు

ప్రజా శాంతి పార్టీ అధినేత, గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక శాంతి సమావేశాన్ని నిర్వహించారుఇరాన్ సుప్రీం లీడర్ మిగతా 2లో

## భారత్, చైనాల మైత్రీ కాపాడుకోవాలి

బలమున్న వాడిదే రాజ్యమంటే కుదరదు

ట్రంప్ రాకతో పెరిగిన ఉద్రిక్తతలు

భారత్, చైనాలు సత్సంబంధాలు, మైత్రిని కాపాడుకోవాలని చైనా చైనా అగ్రశ్రేణి దౌత్యవేత్త, విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు.



భారత్, చైనాలు సత్సంబంధాలు, మైత్రిని కాపాడుకోవాలని చైనా చైనా అగ్రశ్రేణి దౌత్యవేత్త, విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు.సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, అలాగే ఇరు దేశాల మిగతా 2లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి ఈవీ స్కూటర్ల హామీలా?



- త్వరలోనే కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు
- సీఎం పూటకో మాట మారుస్తున్నారని దుయ్యబట్టారు. కాలేజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి.
- సీఎం మాత్రం ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని ప్రామిస్ చేస్తున్నారని నిలదీశారు.

త్వరలోనే కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.సీఎం పూటకో మిగతా 2లో

### గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో

# పునర్నిర్మించాలి

**మెగా ఈవెంట్లలో పతకాలు సాధించడమే లక్ష్యం**

**యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలి**

**ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలి**

**స్టేడియాలకు కొత్త శోభ**

- ఓల్డ్ సిటీకి ఎన్ని నిధులైనా ఇస్తా: సీఎం రేవంత్
- పౌరులకు మంచి వాతావరణం..
- అప్పుడెలా ఉంది.. ఇప్పుడెలా ఉంది..
- తెలంగాణ క్రీడాకారులకు గుడ్ న్యూస్.. స్పోర్ట్స్ రివ్యూలో రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు.
- ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
- జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు.
- ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు.
- అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు.



తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు. మిగతా 2లో

## ప్రతిపక్షాలకు ప్రాధాన్యత ఇవ్వట్లేదు..



- స్పీకర్ అవిశ్వాస తీర్మానంపై చామల కీలక వ్యాఖ్యలు
- ప్రతి సారి డిస్టర్బ్ చేస్తున్నారు..
- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టామని భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.
- ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు.

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టామని భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్ మిగతా 2లో

### పేదల పక్షాన నిలబడి

# ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

**ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు**

ఖమ్మం వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించిన కవిత


టూరిస్ట్‌గా రాలేదు, సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతానని వెల్లడి

కూల్చిన చోటే ఇళ్లు కట్టివ్వాలని ప్రభుత్వానికి డిమాండ్



ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి మిగతా 2లో

## సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!



ఎస్సార్పీ ఓసీ-2 టెండరుతో బాగోతం బయటకు: హరీశ్

రేవంత్.. రైతుభరోసా ఇచ్చే ఉద్దేశం లేదా?

సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేస మిగతా 2లో

### ఒక దళితురాలిని అవమానించిన

# ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించబోరు


**తృణమూల్‌ను ప్రజలు క్షమించరు**

రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు

బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులూ అతిక్రమించింది

రాష్ట్రపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా?

మమతా బెనర్జీకి నాపై కోపం ఉండొచ్చు



పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రపతి ముర్మును ఘోరంగా అవమానించిందని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఒక దళితురాలిని అవమానించిన ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించబోరని తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ ఆదివారం ఢిల్లీలో పర్యటించారు. మిగతా 2లో

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సైదాపూర్ రోల్ మోడల్ గా నిలవాలి



- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సైదాపూర్ మండలం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు.
- పరిసరాల పరిశుభ్రతతో పాటు మండల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సైదాపూర్ మండలం మిగతా 2లో

### రైతుబంధు ఎగ్గొట్టి..

# రాహుల్ బంధు ఇస్తున్నారు!

**రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు**

**పదవి కోసం రూ. 1000 కోట్లా?**

**రుణమాఫీపై రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్**

**హైదరాబాద్‌లో పాలన అస్తవ్యస్తం**

- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్
- ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్
- రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య
- 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.
- సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు.

రాష్ట్రంలో రైతులకు అందాల్సిన 'రైతుబంధు'ను నిలిపివేసి, ఢిల్లీలోని గాంధీ కుటుంబం కోసం 'రాహుల్ బంధు' పథకాన్ని అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.



- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు.

'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మిగతా 2లో

## తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్



- రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్
- తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్..
- తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రామగుండం ఎన్టీపీసీ నిర్మిస్తున్న రెండో దశ థర్మల్ పవర్ ప్రాజెక్టుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రామగుండం ఎన్టీపీసీ నిర్మిస్తున్న మిగతా 2లో

# జాతీయ స్థాయిలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులు.

**పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య .**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**




(నేటి శుభోదయం)వార్చి 09.:జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి అబాకస్ లో ఇద్దరు ప్రథమ టాపర్లుగా ఛాంపియన్ షిప్ సాధించగా, వేదిక్ మ్యాథ్స్ లో ఒకరు ద్వితీయ టాపర్ గా నిలిచి బెస్ట్ పర్ ఫార్మెర్ అవార్డులతో పాటు నగదు పారితోషికలను అందుకొని అంతర్జాతీయ స్థాయికి ఎంపికకాగా, ముగ్గురు విద్యార్థులు జీనియస్ అవార్డులు సాధించి ప్రత్యేక బహుమతులతో విజయభేరి మ్రోగించారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లి పి.యస్.యం. ఉన్నత పాఠశాలలో ఆదివారం విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కె. రుగ్వేద సీనియర్ లెవెల్-2 వి.సాద్వి సీనియర్ లెవెల్-5 ఇద్దరు విద్యార్థులు అబాకస్ జాతీయ స్థాయిలో టాపర్లుగ నిలిచి ఛాంపియన్ షిప్ అవార్డుతో పాటు 5000/- రూపాయల నగదు పారితోషికం మరియు వేదిక్ మ్యాథ్స్ లో జి.అద్వైత్ రెడ్డి వాల్యూమ్-6 ద్వితీయ టాపర్ గా నిలిచి బెస్ట్ పర్ ఫార్మెర్ అవార్డుతో పాటు 2000/- రూపాయల నగదు పారితోషికం సాధించగ అబకస్ లో బి. ప్రహర్ష జూనియర్ లెవెల్ 2 యస్.అధిత్య జూనియర్ లెవెల్ 4 వేదిక్ మ్యాథ్స్ లో బి.లక్ష్మి ప్రసన్న వాల్యూమ్ 2 తృతీయ స్థానంలో నిలిచి జీనియస్ అవార్డులను ముఖ్య అతిథి నిన జాతీయ ప్రతినిధి డాక్టర్ జె.యస్. పరంజ్యోతి, విశ్వం ఎడ్యుటెక్ వ్యవస్థాపకులు ప్రసాద్ మేనేజింగ్ డైరెక్టర్ యం.సతీష్ బాబు, సీఈఓ యం.హరిచరణ్ లు విద్యార్థులను అభినందించి ప్రత్యేక బహుమతులు అందించారు. పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సంతోషం వ్యక్త పరుస్తూ విద్యర్థులను అభినందించడమైనది. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ ప్రాంతీయ సమన్వయ కర్తలు మారుతీ, వినాయక్, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో నివాళులర్పించిన 98 జీఓ నిర్వాసితులు




వనపర్తి జిల్లా నేటి శుభోదయ :గుమ్మడం కురుమన్న కుటుంబానికి ఆర్థిక సహాయం -రూ.12,500 పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన శ్రీశైలం నిర్వాసితుడు కురుమన్న ఇటీవల మరణించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన దశదిన కార్యక్రమంలో శ్రీశైలం 98 జీఓ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కురుమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు డాగోజీ రావు, నాయకులు సిద్దుల గోవింద్, యస్. శ్రీనివాసులు మాట్లాడుతూ కురుమన్న మృతి నిర్వాసితుల ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. శ్రీశైలం నిర్వాసితుల హక్కుల కోసం ఆయన ముందుండి పోరాడిన వ్యక్తి అని స్మరించుకున్నారు.కురుమన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ "మేమున్నాం" అనే ధైర్యం నింపిన నిర్వాసితులు మానవత్వంతో స్పందించి, అందరూ కలిసి చందా రూపంలో సేకరించిన రూ.12, 500లను ఆర్థిక సహాయంగా అందజేశారు.అలాగే ప్రభుత్వం శ్రీశైలం నిర్వాసితులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డాగోజీ రావు, రంగస్వామి, గుమ్మడం సుధాకర్, యాపర్ల దామోదర్, రిపోర్టర్ శ్రీకాంత్, యస్. శ్రీనివాసులు, టీ,పురుషోత్తం, బి.శీనువాసులు ఉత్తరాయ గౌడ్,టి. సుధాకర్,కే శ్రీనువాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం




ముత్తారం:నేటి శుభోదయ-09 :ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఏటీఎంఏ)వారు రైతులకు ఆధునిక వ్యవసాయానికి సంబంధించి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నానో ఫెర్టిలైజర్ వినియోగించే విధానము,దానివల్ల కలిగే ప్రయోజనాలు,వరిలో మేలైన రకాల సాగు,ప్రకృతి వ్యవసాయ పద్ధతులు,నూనె గింజల సాగు,కిచెన్ గార్డెన్ వంటి అంశాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కె వి కె రామగిరి సైంటిస్ట్ వినోద్ కుమార్,ఉద్యానవన అధికారి జ్యోతి,ముత్తారం గ్రామ సర్పంచ్ సుధటి రవీందర్ రావు,ఏ ఎల్ వో లు శ్రీలేఖ,సౌమ్య,మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 09 నేటి శుభోదయ :నందిపేట్ పట్టణంలోని నాగమంతన ఫంక్షన్ హాల్ లో చింత ధర్మపురి కుమార్తె సాంబార్ కృష్ణ కుమారుడు సాహిత్ తో జరుగుతున్న వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,నందిపేట్ సర్పంచ్ సిలిందర్ లింగం,తమ్మే దేవేందర్,బాపురావు యాదవ్,నందిపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారూ.

## కేశంపేట సమస్యలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం

**ఆసుపత్రి, స్కూల్, రోడ్లపై ప్రజా సమస్యలు ప్రస్తావన**

**బస్సుల పొడిగింపు, రహదారి విస్తరణపై డిమాండ్**



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల కేంద్రంలో పర్యటించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి దీజేవీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ భవనంలో మాడ్రన్ స్కూల్‌ను మంజూరు చేసి ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా కేశంపేటలో నిర్మించబడిన 25 పడకల ఆసుపత్రిని వెంటనే ఆధునికీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అక్కడ 24 గంటల వైద్య సేవలు అందేలా ఇద్దరు డాక్టర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. మండల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు పలక్‌నుమ డిపో నుండి కొత్తపేట వరకు వస్తున్న బస్సులను కేశంపేట మండల కేంద్రం వరకు పొడిగించాలని కూడా కోరారు.అలాగే కేశంపేట నుంచి ఆమనగల్ వెళ్లే ఇరుకైన రహదారిని విస్తరించి వాహనదారులకు సౌకర్యవంతమైన రవాణా కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యుగంధర్, జేపాల్, శ్రీహరి, మహేష్, రాఘవేందర్ చారి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి లక్ష్యం"


**రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, ఫిబ్రవరి 8:మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే గేట్ల సమస్యల నుంచి పూర్తిగా విముక్తి చేసి "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి"గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్యల శాశ్వత పరిష్కారానికి పలు వినతిపత్రాలు సమర్పించారు.మల్కాజ్‌గిరి పరిధిలోని రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, ముఖ్యంగా రోడ్ అండర్ బ్రిడ్జ్‌లు (ఆర్ యూ బి ) నిర్మాణం చేపట్టాలని కోరారు. మచ్చబొల్లారం డివిజన్‌లోని రైల్వే బజార్ స్టేషన్ సమీపంలో రైల్వే టన్నెల్ నిర్మాణం చేయాలని, బొల్లారం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఎల్‌సీ250 వద్ద ప్రతిపాదించిన రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ బి ) స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని సూచించారు.అలాగే మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ పరిసరాల్లో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆర్‌కే పురం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే గేట్ వద్ద పాదాచారులు సురక్షితంగా వెళ్లేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని కూడా అభ్యర్థించారు. తుర్కపల్లి, జనప్రియ మచ్చబొల్లారం, వాజ్‌పేయి నగర్, సఫిల్‌గూడా ప్రాంతాల్లో ఇప్పటికే శంకుస్థాపన చేసిన ఆర్ యూ బి పనులను వేగవంతం చేయాలని కోరారు.ఈ అంశాలపై స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ సమస్యలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, త్వరలో సంబంధిత శాఖలతో సంయుక్త పరిశీలన నిర్వహించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రైల్వే అధికారులు కిరణ్, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, నేమురి శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, భైరు అనిల్, వెంకటేష్, నర్సింగ్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## కందుకూర్ ఎంపీడీవో బైరాగిగూడా పల్సా కృష్ణ గౌడ్ కి శిక్షణ పత్రాన్ని అందజేత




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రం బైరాగి కూడా గ్రామానికి చెందిన పల్స కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. ఈ యొక్క కార్యక్రమం మార్చి 02 నుండి శనివారం 07 తారీఖు వరకు ఐదు రోజులపాటు స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ లో సర్పంచులు ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది అనంతరం పాల్గొన్నారు అధికారులు స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ తరపున సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు బైరాగి గూడా సర్పంచ్ కృష్ణ గౌడ్ విలేకరులకు తెలియజేశారు

## ట్రైనింగ్ పూర్తయిన సందర్భంగా సర్టిఫికెట్ అందుకున్న నందుపల్లి సర్పంచ్ దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. ఈ యొక్క కార్యక్రమం మార్చి 02 నుండి శనివారం 07 తారీఖు వరకు ఐదు రోజులపాటు స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ లో సర్పంచులు ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది అనంతరం పాల్గొన్నారు అధికారులు స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ తరపున సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ విలేకరులకు తెలియజేశారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ పారిశుద్ధ కార్మికులను సన్మానించిన సమత ప్రకాష్

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 09:)అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఈ దినోత్సవాన్ని మొదట మహిళ పరిశ్రమగా దినోత్సవం గా పిలిచేవారు ఆ విధంగానే మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలోని పారిశుద్ధ మహిళా కార్మికులకు సన్మానం చేయడం జరిగిందని తెలియజేస్తూ సమత ప్రకాష్ మాట్లాడుతూ...సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అనిర్వచనీయమైనది. ప్రతి సంవత్సరం జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల పోరాటం, సాధన, సమాన హక్కుల కోసం సాగించిన దీర్ఘ ప్రయాణాన్ని గుర్తు చేసే ముఖ్యమైన రోజు.సమాజంలో మహిళల స్థానం, వారి హక్కులు, అవకాశాలపై అవగాహన పెంపొందించే సందర్భంగా ఈ రోజు నిలుస్తోంది.మహిళ కేవలం కుటుంబ పరిమితుల్లో మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. తల్లి రూపంలో అపారమైన ప్రేమను పంచుతూ, గురువు రూపంలో జ్ఞానాన్ని అందిస్తూ, సహచరిగా జీవితానికి అండగా నిలుస్తూ మహిళలు సమాజ నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నారు. వారి సహనం, ధైర్యం, త్యాగం ప్రతి కుటుంబానికి దారిదీపంలా నిలుస్తాయి.మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, సాంకేతిక రంగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారు. మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించినప్పుడే సమాజానికి నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళ సాధికారత అనేది కేవలం ఒక వర్గానికి సంబంధించిన విషయం కాదు. అది సమాజ పురోగతికి ప్రధాన ఆధారం.మహిళలను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించినట్లే.మహిళలకు అవకాశాలు కల్పించడం అంటే భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేయడమే. మహిళలు సశక్తంగా ఉన్న సమాజమే అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తుంది.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధైర్యం, సహనం, ప్రేమ, త్యాగాలకు ప్రతీకలైన ప్రతి మహిళకు హృదయపూర్వక శుభాకాంక్షలు.మహిళల శక్తిని గుర్తిస్తూ, వారి సాధనలను గౌరవిస్తూ సమానత్వం, గౌరవం, అవకాశాలతో కూడిన సమాజ నిర్మాణం వైపు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి. అని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ తెలియజేశారు

## మహేశ్వరం సిఐ గా మీరు అందించిన సేవలు మరువలేనివి కావలి దశరథ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నగరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్& కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ... మహేశ్వర్ మండల కేంద్రంలో సీఐ వెంకటేశ్వర్లు అందించిన సేవలు మరువలేనివి అంటూ పతి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడుతూ.. డ్రగ్స్ పై మరియు మద్యంపై ప్రజలకు మంచి అవగాహన ఇవ్వడం జరిగిందని తెలియజేశారు మహేశ్వరం లో మంచి సేవలు అందించి కందుకూరు మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. సిఐ వెంకటేశ్వర్లను సన్మానించినట్టుగా మాజీ సర్పంచ్ & కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ తెలియజేశారు

## మహిళా శక్తి మానవ సమాజానికి మౌలిక శక్తి సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ

**మాణిక్యమగూడా లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ గూడా గ్రామంలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ....సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అనిర్వచనీయమైనది. ప్రతి సంవత్సరం జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల పోరాటం, సాధన, సమాన హక్కుల కోసం సాగించిన దీర్ఘ ప్రయాణాన్ని గుర్తు చేసే ముఖ్యమైన రోజు.సమాజంలో మహిళల స్థానం, వారి హక్కులు, అవకాశాలపై అవగాహన పెంపొందించే సందర్భంగా ఈ రోజు నిలుస్తోంది.మహిళ కేవలం కుటుంబ పరిమితుల్లో మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. తల్లి రూపంలో అపారమైన ప్రేమను పంచుతూ, గురువు రూపంలో జ్ఞానాన్ని అందిస్తూ, సహచరిగా జీవితానికి అండగా నిలుస్తూ మహిళలు సమాజ నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నారు. వారి సహనం, ధైర్యం, త్యాగం ప్రతి కుటుంబానికి దారిదీపంలా నిలుస్తాయి.మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, సాంకేతిక రంగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారు. మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించినప్పుడే సమాజానికి నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళ సాధికారత అనేది కేవలం ఒక వర్గానికి సంబంధించిన విషయం కాదు. అది సమాజ పురోగతికి ప్రధాన ఆధారం.మహిళలను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించినట్లే.మహిళలకు అవకాశాలు కల్పించడం అంటే భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేయడమే. మహిళలు సశక్తంగా ఉన్న సమాజమే అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తుంది.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధైర్యం, సహనం, ప్రేమ, త్యాగాలకు ప్రతీకలైన ప్రతి మహిళకు హృదయపూర్వక శుభాకాంక్షలు.మహిళల శక్తిని గుర్తిస్తూ, వారి సాధనలను గౌరవిస్తూ సమానత్వం, గౌరవం, అవకాశాలతో కూడిన సమాజ నిర్మాణం వైపు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి. మహిళా దినోత్సవ ప్రోగ్రాం లో పాల్గొన్న సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ. ఈ యొక్క ప్రోగ్రాంలో గ్రామ ..ఉపసర్పంచ్.డి దయాకర్ రెడ్డి, గ్రామ వార్డ్ మెంబర్స్, గ్రామ సెక్రెటరి భాస్కర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర రెడ్డి. మహిళా సంఘాల నాయకులు. మహిళా సంఘాల సభ్యులు. గ్రామ నాయకులు గ్రామంలో అక్క చెల్లెలు పాల్గొని విజయవంతం చేశారు

## మహేశ్వరంలో నాగచైతన్య బ్యాంబు మర్చంట్ ను ప్రారంభించిన

**మేస్త్రీ యూనియన్ అధ్యక్షుడు స్వర్ణ గంటి చంద్రయ్య, మాస్టర్ దానప్ప నాగచైతన్య**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 09:) మహేశ్వరం మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ ఎదురుగా నాగచైతన్య బ్యాంబు మర్చంట్ మేస్త్రి యూనియన్ అధ్యక్షులు చంద్రయ్య, ప్రారంభించిరు, ప్రొపెరేట్ దానప్ప గారి యాదగిరి ని అభినందించారు, మేస్త్రిరిగా పనిచేస్తున్న యాదగిరి, మాలో ఒకడు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, యాదగిరి అంచలంచెలుగా ఎదుగుతూ మరింత అభివృద్ధి చెందాలని కోరారు, అనంతరం ప్రోపరేటర్ యాదగిరి మాట్లాడుతూ మేస్త్రీలకు ఇంటి యజమానులకు అనుకూలంగా మావద్ద అన్ని రకముల తడుకలు, సర్వే కర్రలు, బొంగు కర్రలు, స్టాండ్లు, లభించనున్నాయి, అన్ని రకములైన పందిరిలు వేయగలము, అని ప్రోపరేటర్ గానప్ప గారి యాదగిరి , తెలిపారు, ఆర్డర్లపై గోవా కట్టెలు తడకలు బొంగు కర్రలు సప్లై చేయబడును అందరికీ అందుబాటులో ఉండే ధరలకు సప్లై చేయబడును మావద్ద కొబ్బరి బొండం లభించును నాగచైతన్య బ్యాంబు మర్చంట్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు నాలుగో వార్డ్ మెంబర్ స్వర్ణకంటి సంజీవ, దండు పెంటయ్య, రవి,రమేష్, కటికల శంకర్, స్వామి, లక్ష్మయ్య, ప్రకాష్, మహేందర్, రవి, లక్ష్మయ్య, నరేష్, పవన్, శ్రీకాంత్, నాగ చైతన్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు,

## మహేశ్వరం నూతన సీఐ ఎస్ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన సర్పంచ్ వినోద్ రాథోడ్






( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.. నూతనంగా మహేశ్వరం సీఐగా రాఘవేంద్ర రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పడమటి తండా గ్రామపంచాయతీ తరపున శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..ఉప సర్పంచ్ రాజు నాయక్ , లక్ష్మణ్, సురేష్ , భాస్కర్ , రమేష్ , రవి , శ్రీను , వెంకటేష్ , మధు , కృష్ణ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కూసం రాజమౌళి పార్ధివ దేహానికి నివాళి అర్పించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు



వరంగల్ ప్రతినిధి : మార్చి 09,నేటి శుభోదయ.:వరంగల్ జిల్లా గీసిగొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఆదివారం గుండెపోటుతో మరణించగా వారి పార్ధివ దేహానికి గంగాదేవిపల్లి స్వగ్రహంలో సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ రాజమౌళి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషికి గుర్తింపుగా



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు.భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని,కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుల వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమాలోద్దీన్,కరాటే ప్రభాకర్,ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి మాజీ సర్పంచ్ అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.

# చిన్న గోపతి వ్యవసాయ పంటలకు లిఫ్ట్ ద్వారా సాగునీరు ఇవ్వాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి**



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామ వ్యవసాయ పంట భూములకు వందనం , కొదుమూరు ఎత్తుపోతుల పథకం ద్వారా చిన్న గోపతి రెవిన్యూ సర్వేనెంబర్ 76 ,77 లో ఉన్న 30 ఎకరాల వ్యవసాయ పంటలకు సాగునీరు అందించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ జిల్లా అధికారి వెంకట్ రామ్ కి రైతు సంఘం బృందం వినత పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్ పి టి సి దొండపాటి రమేష్, జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు మిండికంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో రైతులకు అందుబాటులో ఉన్న ఎత్తుపోతల పథకాలను ఉపయోగపడేలాగా ప్రభుత్వం నుండి అధికారులు తన ప్రణాళికల ద్వారా సాగునీరు పథకాలను రూపొందించి చేయాలని వారు కోరారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామాన్ని గుర్తించారు కానీ అక్కడ కావలసిన తాగునీరు, సాగునీరు అందించడంలో ప్రభుత్వం అధికారం విఫలమైంది అని వారు ఆరోపించారు. రెవెన్యూ డ్రై ఏరియా కావటం దీన్ని ప్రభుత్వం గుర్తించి సంపూర్ణంగా సాగునీరు, తాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పావులూరి మల్లికార్జున్, ఏపూరి రవీంద్రబాబు, ఉప సర్పంచ్, రైతు సంఘం మండల అధ్యక్షులు దేరంగుల లక్ష్మయ్య, తమ్మిశెట్టి ఉపేందర్ రావు, అడపా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ పదోన్నతులకు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల నుంచి ఇటీవల కళాశాల విద్య లో శాఖాపరంగా అసోసియేట్ ప్రొఫెసర్లనుంచి, ప్రొఫెసర్లు గా పదోన్నతి సాధించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లాను, డాక్టర్ గరటయ్యగుప్తా బాటనీవిభాగం, డాక్టర్ జె.అనురాధ తెలుగు, డాక్టర్ సర్వేశ్వరరావు కామర్స్ విభాగాల వారిని స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యలో వారి అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ బి.శ్రీనివాస్ కార్యనిర్వాహక, సభ్యులు ఎస్.రాంబాబు,దొడ్డా సుజాత, వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందికి ఘన సత్కారం




నేరెడ్ మెట్, మార్చి 8:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య సేవల్లో అంకితభావంతో పనిచేస్తున్న మహిళా డాక్టర్లను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ మాతృపురి కాలనీ లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందిని శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు.శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాలమల్లయ్య, ట్రస్ట్ అడ్వైజరీ సభ్యకార్యకర్త సీర్ల అనిల్ కలిసి పట్టణ ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సి ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )లో సేవలందిస్తున్న డాక్టర్లు మరియు సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మా, డాక్టర్ మాధవి, డాక్టర్ సృజనలకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బాలమల్లయ్య మాట్లాడుతూ సమాజంలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య రంగంలో మహిళా డాక్టర్లు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రోగులకు సరైన మందులు అందిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ లావణ్య రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది రాములు, సీహెచ్ఓ సంగమేష్, రాఘవ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో మహిళా దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సులోచన**



వరంగల్ ప్రతినిధి : మార్చి 09 ననేటి శుభోదయ :గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో ఆదివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సులోచన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలైనప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ మహిళా అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# మామునూరు మండల ఏర్పాటు చేయాలని -సాధన సమితి నాయకుల డిమాండ్

**--కుడా చైర్మన్ ఇనగాలకు వినతి పత్రం అందజేత**

వరంగల్ ప్రతినిధి : మార్చి 09,నేటి శుభోదయ:మామునూరు మండలం ఏర్పాటు చేయాలని మండల సాధన కమిటీ డిమాండ్ చేశారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ మామునూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు-వందేళ్ల నిరీక్షణకు ముగింపు కావాలని సోమవారం మామునూరు మండల సాధన సమితి ప్రతినిధులు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు,వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో కలిసి, మామునూరును మండల కేంద్రంగా చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు గ్రామం ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయాన్ని వివరించారు.

**వారు పేర్కొన్న ప్రధానాంశాలు**

1932లోనే అప్పటి ప్రభుత్వం విమానాశ్రయం మరియు ఇతర ప్రభుత్వ సంస్థల ఏర్పాటు కోసం మామునూరు రైతులకు చెందిన సుమారు 1900 ఎకరాల భూములను స్వాధీనం చేసుకుందని, అప్పట్లో వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే వందలాది కుటుంబాలు తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చి రోడ్డున పడ్డాయి. దేశాభివృద్ధి కోసం భూములిచ్చిన తమకు దశాబ్దాలుగా అన్యాయమే జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 100 ఏళ్లుగా ఈ



ప్రాంతం ఆశించిన స్థాయిలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, స్థానిక ప్రజల అవసరాలు తీరడం లేదని వారు వివరించారు. గ్రేటర్ వరంగల్‌లో (43వ డివిజన్) విలీనమైనప్పటికీ, స్థానిక పరిపాలన పరంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని, భౌగోళికంగా, జనాభా పరంగా మరియు ప్రభుత్వ భూముల లభ్యత రీత్యా మమునూరుకు మండల కేంద్రంగా మారే అన్ని అర్హతలు ఉన్నాయని, విలీన గ్రామాలను కలుపుతూ మమునూరును మండల కేంద్రం చేస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వారు స్పష్టం చేశారు. కావున మానవతా దృక్పదంతో ఆలోచించి మామునూరు ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి విన్నవించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ మామునూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మామునూరు మండల సాధన సమితి ఆధ్వర్యంలో భారీ అఖిలపక్ష సమావేశం నిర్వహించామని,ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు మరియు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, మామునూరు మండల ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేశామని,ఈ తీర్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులకు కలిసి అందజేస్తున్నామని తెలిపారు.వినతిపత్రం స్వీకరించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మామునూరు ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,త్యాగాలకు మారుపేరైన మామునూరు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మామునూరు మండల సాధన సమితి సభ్యులు,స్థానిక నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో మహనీయుల విగ్రహాల పరిరక్షణకు చర్యలు అవసరం

**పరిసరాల్లో పరిశుభ్రతతో పాటు జయంతులను ఘనంగా నిర్వహించాలి.**



మల్కాజిగిరి, మార్చి 8:మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో ఉన్న మహనీయుల విగ్రహాలను పరిశుభ్రంగా ఉంచుతూ తగిన పరిరక్షణ చర్యలు చేపట్టాలని బీఎస్పీ నాయకులు, సామాజిక కార్యకర్తలు మున్సిపల్ అధికారులను కోరారు. సమాజానికి సేవలు చేసిన మహనీయుల విగ్రహాలు పలు ప్రాంతాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పేర్కొంటూ, వాటి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాబోయే నెలలో నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను మున్సిపల్ అధికారులు అధికారికంగా నిర్వహించి ఘనంగా జరపాలని కోరారు. మహనీయుల జయంతులను నిర్వహించడం ద్వారా వారి ఆశయాలు, సేవలు యువతకు చేరుతాయని తెలిపారు. విగ్రహాల



వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, అలంకరణలు చేయడం, పూలమాలలు అర్పించడం వంటి కార్యక్రమాలను అధికారులు ముందుండి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**పగిడిపల్లి శ్రీనివాస్ (ఎస్సీఆర్పీ సొసైటీ అధ్యక్షుడు)**

మహనీయుల ఆశయాలు యువతకు చేరాలంటే వారి జయంతులను అధికారికంగా నిర్వహించడం అవసరమని పగిడిపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాబోయే బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించాలని కోరారు.

**ఎల్లిమెల జ్ఞానేశ్వర్ (సోషల్ వర్కర్, తెలంగాణ ఉద్యమకారుడు)**

మల్కాజిగిరి పరిధిలో ఉన్న మహనీయుల విగ్రహాలు అనేక చోట్ల నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఎల్లిమెల జ్ఞానేశ్వర్ తెలిపారు. విగ్రహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మున్సిపల్ అధికారుల బాధ్యత అని, సమాజానికి మార్గదర్శకులైన మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలని అన్నారు.

**కొప్పు రాజయ్య (బీఎస్పీ మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కోశాధికారి)**



మల్కాజిగిరి పరిధిలోని మహనీయుల విగ్రహాల వద్ద శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పూలమాలలు అర్పించి గౌరవించడం అవసరమని కొప్పు రాజయ్య పేర్కొన్నారు. మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడే విధంగా మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న పంటకు మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాకు రూ 2400 లకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- రైతు సంఘాల నేతల డిమాండ్**

**- కలెక్టరేట్ వద్ద రైతు లు ధర్నా, కలెక్టర్ కి వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ 2400 లు చొప్పున మొక్కజొన్న పంటలు ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం అదనపు కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్ పి టి సి దొండపాటి రమేష్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులు ఎకరానికి 60 వేల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టి, పంటలు పండించిన రైతులు



ప్రభుత్వం నుంచి మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల అతి తక్కువ ధరలకు దళారీల చేతిలో మొక్కజొన్న రైతులు మోసపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాలకులు అధికారులు మార్కెఫెడ్ ద్వారామొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకుని రైతు లు నష్టపోకుండా ఆదుకోవాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి మిడికంటి వెంకట్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరు మల్లికార్జున రావు, డెరంగల లక్ష్మయ్య, అడపా కృష్ణయ్య, ఉపేందర్ రావు, మాజీ ఎంపీపీ వీరభద్రం, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సత్యం, రైతు సంఘం నాయకులు భూక్యా వీరభద్రం, ఎస్ కె మీరా సాహెబ్, బోడేపూడి వీరభద్రం, రవికుమార్, వాసిరెడ్డి ప్రసాద్, అఖిలభారత రైతు కూలీ సంఘం ఎస్ కె ఖాసిం, ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పాశం అప్పారావు, బంటు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలి!!

**మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు**



దమ్మపేట మార్చి 09 :ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పేరు లాగుతూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరం.ప్రస్తుతం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉంది. కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవు.1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం ఈ భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.ఏ నాయకుడినైనా, ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వరరావు,పై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమే.భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో, కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నిజం ఒక్కటే. వెలుగుమట్ల భూదాన్ భూమి 31.07 ఎకరాలే. అది రికార్డుల్లో స్పష్టంగా ఉంది. అందుకే వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు కోరారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా సోమవారం దమ్మపేటలో గల పశువుల ఆసుపత్రి నుంచి ఎన్టీఆర్ విగ్రహము వరకు గల ప్రధాన మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజ్ కాల్వలో మన్ను మేటలు వేసి మురుగు నీరు రోడ్డు లెవెల్ కి పారుతున్న పరిస్థితి పై పంచాయతీ పాలక వర్గం దృష్టి సారించి జేసిబి తో కాల్వలో ఉన్న మన్ను మేటలను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ రోడ్డు వెంబడి షాపులు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు డ్రైన్ పై ఉన్న బిల్లలను తీసి, అడ్డుగా ఉన్న సముదాయాలను తొలగిస్తే డ్రైన్ లను శుభ్రం చేయడానికి సులువు అవుతది అని, తీవ్రమైన కంపు, దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, క్యాన్సర్ కారక వాతావరణం నుండి మనలను మనము కాపాడ కలుగుతామని అని తెలియజేశారు. గ్రామాభివృద్ధి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీను, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పండూరి వీరబాబు, తోట మల్లేశ్వరరావు, చిన్నశెట్టి గోపి, పంచాయతీ సిబ్బంది బసవయ్య, విజయ్, సింగ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు




నేరెడ్ మెట్ , మార్చి 8:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తరాఖండ్ సేవా సమితి మహిళా శక్తి బృందం ఆధ్వర్యంలో సఫిల్‌గూడలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. మహిళల ఐక్యత, సాధనలను గుర్తుచేసేలా ఈ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ సి. రాజ్యలక్ష్మి, నేరేడ్మెట్ డివిజన్ న్యాయవాది మరియు బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి వి. ప్రసన్న నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు ప్రస్తావించారు.వేడుకల్లో భాగంగా మహిళల కోసం వివిధ క్రీడా



పోటీలు, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు సర్టిఫికెట్లు, అవార్డులు అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ సేవా సమితి మహిళా శక్తి బృందం అధ్యక్షురాలు ఊర్మిళ దోభాల్, ప్రధాన కార్యదర్శి మీనా బడోని తదితరులు పాల్గొన్నారు. మహిళల ఐక్యత, ఉత్సాహం నిండిన వాతావరణంలో కార్యక్రమం జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, మార్చి 8:మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయాలు సాధించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌతమ్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాల్లో ముందుండి విజయ దుందుభి మ్రోగించాలని పిలుపునిచ్చారు. ధైర్యం, మనోధైర్యంతో ముందుకు సాగితే మహిళలు ఏ రంగంలోనైనా విజయాలను సాధించగలరని అన్నారు.రాష్ట్రంలో మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, మహిళలు కూడా వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సునీత రాము యాదవ్, స్థానిక మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్‌నగర్‌లో పారిశుద్ధ్య సమస్యలపై మాజీ కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మార్చి 8:మల్కాజిగిరి పరిధిలోని సర్దార్ పటేల్‌నగర్, దుర్గానగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు, మౌలిక సదుపాయాల లోపాలపై మాజీ కార్పొరేటర్ శ్రవణ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్ల మధ్యలో పేరుకుపోయిన సిల్టును పరిశీలించి వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు.వాటర్ వర్క్స్ అధికారులు మాన్‌హోల్స్ నుంచి తీసిన సిల్టును రోడ్లపై వదిలిపెట్టడం వల్ల అది మళ్లీ మాన్‌హోల్స్‌లోకి చేరి తీవ్ర పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్‌కు చూపించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ అధికారి మహేష్‌లకు రోడ్లపై చెత్త, డెబ్రిస్ వేస్తున్న వారిపై చలానాలు విధించాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యటనలో భాగంగా ఓల్డ్ మల్కాజిగిరి, నేరేడ్మెట్ ప్రాంతాల్లో పనిచేయని పవర్ బోర్లను పరిశీలించి వాటి మరమ్మతులు త్వరగా చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అలాగే సర్దార్ పటేల్‌నగర్ స్మశానవాటిక వద్ద పేరుకుపోయిన కరెంట్ పోళ్లను రాత్రికల్లా వేరే ప్రదేశానికి తరలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, విద్యుత్ శాఖ డీఈ అంబర్ పాషా, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ డీఈ మహేష్, భరత్, రంగయ్య, లక్ష్మణ్, సత్య, నందు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి:బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్.



హాఫీజ్ పేట్,మార్చి 9(నేటి శుభోదయ):భూగర్భ డ్రైనేజ్, మంచినీటి సమస్యను పరిష్కరించాలని హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ తెలిపారు.సోమవారం హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ సమస్యపై,హాఫీజ్ పేట్ కార్యాలయంలో ప్రజావాణిలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.హాఫీజ్ పేట్ డివిజన్,హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ వద్ద కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్,తక్కువ సైజ్ మట్టి పైపులతో వేస్తున్న సందర్భంగా,డ్రైనేజ్ లైన్ సిమెంట్ పైపులతో 2 ఫీట్ల సైజ్ డ్రైనేజ్ లైన్ వెయ్యాలి అని తెలపడం జరిగిందన్నారు.హాఫీజ్ పేట్ డివిజన్ జనప్రియ అపార్ట్ మెంట్ 5వ ఫేస్,ఇంజనీర్ ఎంక్లేవ్, హాఫీజ్ పేట్ విలేజ్,సాయి నగర్,యూత్ కాలనీలో వివిధ ప్రధాన కూడలి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి అని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో,బీజేపీ డివిజన్ కార్యదర్శి సుబ్బారావు,బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ లేక నిలిచిపోయిన మున్సిపల్ చెత్త స్వేచ్ఛ ఆటోలు

**రూ 2.50 కోట్ల మేర పెండింగ్ బిల్లు చెల్లించాలని సెంట్రల్ జైల్ శాఖ డిమాండ్**




వరంగల్ ప్రతినిధి : మార్చి 09,నేటి శుభోదయ.:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) పరిధిలో చెత్త సేకరణ వాహనాలకు (చెత్త బండ్లు) డీజిల్ కొరత లేదా సరఫరాలో జాప్యం కారణంగా పారిశుద్ధ్య పనులు తరచుగా ప్రభావితమవుతున్నాయి. నిధుల కొరత లేదా నిర్వహణ లోపాల వల్ల డీజిల్ సరఫరా నిలిచిపోయి, వాహనాలు డిపోలకే పరిమితమవుతున్నట్లు గతంలో ఆరోపణలు, విచారణలు జరిగాయి.కాని రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50కోట్ల మేర పెండింగ్ లో ఉన్న బకాయిలు.మున్సిపల్ కార్పొరేషన్ శాఖ బకాయిలు చెల్లిస్తేనే ఇంధనం పోస్తామంటున్న బంకులు యజమానులు కరకండిగా చెప్తున్నారు.గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ బల్దియా వాహనాలకు సెంట్రల్ జైలు ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంక్ నుంచి అందుతున్న డీజిల్, పెట్రోల్ సరఫరాను జైళ్ల శాఖ అధికారులు నిలిపివేశారు.దీంతో వాహనాలు నడవాలంటే పాత బిల్లులు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ అందిస్తామని, లేదంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని జైల శాఖ సిబ్బంది తెలిపారు.సమస్య: డీజిల్ అందకపోవడంతో చెత్త బండ్లు సకాలంలో కాలనీల్లోకి రావడం లేదు.ప్రభావం: రోడ్ల పక్కన చెత్త పేరుకుపోవడం, పారిశుద్ధ్యం క్షీణించడం.పరిస్థితి: తరచుగా డీజిల్ బిల్లుల చెల్లింపులో జాప్యం లేదా పారిశుద్ధ్య విభాగంలో నిర్వహణ లోపాల వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. స్థానిక కార్పొరేటర్లు మరియు ప్రజలు ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, డీజిల్ సరఫరాలో సమన్వయ లోపం సమస్యగా మారుతోందని దీనికి ప్రత్యమాయంగా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను చెల్లించాలని నగరవాసులు కోరుతున్నారు

## " పరీక్షల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ తొలగింపు"



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 09:) మహేశ్వరం మండల కేంద్రం లోని ఇంటర్ పరీక్ష కేంద్రం మోడల్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఇ.గోపి 06.3.2026 రోజున ఉదయం 8 గంటలకు పోలీసు స్టేషనుకి పశ్నపత్రాలు తీసుకోవడానికి డిపార్ట్మెంటల్ ఆఫీసరుతో పాటు రావాల్సి ఉండగా, అతను రాకపోవడంతో డిపార్ట్మెంటల్ ఆఫీసరు ఒక్కరే పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో ప్రశ్నపత్రాలు తీసుకొని పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్ష నిర్వహించాడు.చీఫ్ సూపరింటెండెంటు ఇ.గోపి కేవలం కస్టోడీయన్ నర్సయ్య కి మాత్రమే సమాచారం ఇచ్చి పరీక్ష కేంద్రానికి 10 గంటల తర్వాత చేరుకున్నారు.అత్యవసర సమయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ఇట్టి విషయాన్ని జిల్లా పరీక్షల కమిటీ సభ్యులకు మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారీ ఎంక్యా నాయక్ దృష్టికి తీసుకపోవాలి.ఈ విషయాన్ని చీఫ్ సూపరింటెండెంట్ ఇ.గోపి,జిల్లా అధికారుల దృష్టికి తీసుకోలేదని ప్రాథమిక విచారణలో తేలింది.ఇట్టి విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టరు అతనిని పరీక్షల విధుల్లోంచి తొలగించి షోకాజ్ నోటీసులు జారీ చేయమని డిఐఈవో కి ఆదేశాలు జారీ చేశారు. ఇ.గోపి స్థానంలో సీనియర్ టీచర్ అంబిక చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్నారు.ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు మరియు జిల్లా కలెక్టరు ఆదేశాలానుసారం నోటీసుకి వివరణ అందిన తర్వాత విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎంక్యా నాయక్ పత్రిక ప్రకటనలో తెలిపారు.నామ మాత్రంగా విధుల్లోంచి తప్పించకుండా... పిల్లల భవిత్యత్తుకు సంబంధించిన పరీక్షల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తులపై సమగ్ర విచారణ చేసి కఠినచర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బోడెపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సదస్సు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మంచికంటి హాల్ నందు బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యన్ గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన వక్తగా విచ్చేసిన బోడేపూడి విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు కుట్టు మిషన్ మహిళలు పోరాటం చేసి సాధించుకున్న హక్కుల రోజని దీనికి నాయకత్వం వహించిన క్లారా జెట్కిన్ లాంటి మహోన్నత మహిళా యోధురాలిని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం మనకందరికీ ఉండాలని గుర్తు చేశారు. నేడు మహిళలకు వచ్చిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల పై పోరాటాలు చేయాల్సిన అవశ్యకత మన ముందు ఉన్నదని, నేడు జరుగుతున్న యుద్ధం వలన జరుగుతున్న నష్టాలు మహిళలపై పడే ఆర్థిక భారాల గురించి వివరించారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ద్వారా ఉచిత మెడికల్ క్యాంప్, ఉచిత కుట్టు మిషన్ కేంద్రం, కంప్యూటర్ శిక్షణా కేంద్రం, హాస్టల్ నడుపుతున్నారని అదేవిధంగా



మహిళలకు అనేక అవగాహన కార్యక్రమాలు, ఆటలు పాటలతో ఉత్తేజపూరిత కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు భాగాన ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి దయానంద్, పి ప్రమీల, రూప, పి ఝాన్సికుమారి, జీ శ్రీదేవి, టి వెంకటరావు, వాసిరెడ్డి వీరభద్రం, ఎస్ నాగేశ్వరరావు, టి శివనారాయణ, నెల్లూరి వీరబాబు, ఎస్ కె అఫ్జల్, జాన్, అనూష, శ్రీలత, వెంకట లక్ష్మి, భూలక్ష్మి, కోటేశ్వరీ, లాలమ్మ, కుట్టు మిషన్ మహిళలు పాల్గొన్నారు. అనంతరం విజ్ఞాన కేంద్రంలో పనిచేస్తున్న శ్రామిక మహిళలకు, కుట్టు మిషన్, కంప్యూటర్ నేర్పే నిర్వాహకులు ప్రమీల, రూపలకు చిరు సన్మానం చేయడం జరిగింది.అనంతరం కేక్ కట్ చేసి విషెస్ తెలియచేయడం జరిగింది.

## టీ20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు అభినందనలు తెలిపిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: టీ20 ప్రపంచ కప్‌లో అద్భుత విజయాన్ని సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత క్రికెట్ జట్టుకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.భారత జట్టు ప్రదర్శించిన అద్భుత ఆట దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. టీ20 ప్రపంచ కప్‌లో ఇది భారత జట్టుకు మూడో టైటిల్ కావడం ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. జట్టు ఆటగాళ్ల సమిష్టి కృషి, పట్టుదల, అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణమని కొనియాడారు. కీలక మ్యాచ్‌లలో ఒత్తిడిని జయిస్తూ భారత జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని వివరించారు. భారత క్రికెట్ జట్టు కెప్టెన్, ఆటగాళ్లు, కోచ్‌లు మరియు సహాయక సిబ్బంది అందరూ ఈ విజయానికి ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. దేశం మొత్తం ఆశలు పెట్టుకున్న సమయంలో అద్భుతంగా ఆడుతూ భారత జట్టు మరోసారి ప్రపంచానికి తన సామర్థ్యాన్ని చాటిందని అభిప్రాయపడ్డారు. ఈ విజయం భారత యువతకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంచిన భారత క్రికెట్ జట్టుకు దేశ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా భారత జట్టు ఇలాంటి విజయాలను సాధిస్తూ దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రపంచ క్రీడా వేదికలపై భారత జెండాను ఎగురవేస్తూ మరిన్ని విజయాలను సాధించాలని ఆటగాళ్లకు శుభాభినందనలు తెలిపారు.

## పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిక్కుల భరత్ బాబు ఎన్నిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా జిక్కుల భరత్ బాబు ఎన్నికయ్యారు. ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వీ. రాకేష్ ప్రకటించారు. ఖమ్మం బల్లేపల్లికి చెందిన జిక్కుల భరత్ బాబు విద్యార్థి దశలోనే విప్లవ విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ద్వారా ఎర్రజెండా స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లోకి అడుగుపెట్టారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ, తదనంతరం యువజన రంగంలో అడుగుపెట్టి పి వై ఎల్ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరత్ బాబు ఎన్నికయ్యారు. పి వై ఎల్ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఉపాధ్యక్షులు సిహెచ్. ధరణి కృష్ణ, సంఘం అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు గొడ్డేటి అశోక్, రాపోలు కృష్ణ, కోశాధికారి మాలాది చిన్న ఉపేందర్, కార్యవర్గ సభ్యులు ఇస్లావత్ రమేష్, మక్కా రవీందర్, మామిడాల వెంకటేష్, కొత్త రమేష్, తోట రమేష్, మాలాది వెంకటేష్, పరికపల్లి మధు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిక్కుల భరత్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే కొలువులు వస్తాయని ఆశించిన యువతకు నేటికీ నిరాశే ఎదురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలి, అర్హులైన నిరుద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన భృతిని వెంటనే చెల్లించాలి, రాజీవ్ యువ వికాస పథకాన్ని తక్షణమే అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడకుంటే రాష్ట్రవ్యాప్త పోరాటాలకు సిద్ధమవుతామని భరత్ హెచ్చరించారు.

## వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి నిధులు కేటాయించడం అభినందనీయం**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**


**-వరంగల్ మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

వరంగల్ ప్రతినిధి : మార్చి 09 నేటి శుభోదయ.:గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ



భారీగా నిధులు కేటాయిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణ లో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈమేరకు సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద క్షీరాభిషేకం చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద రూ" 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు.గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గంట రవికుమార్ అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం.., తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని..ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు.కేంద్రం నిధులు ఇస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. భద్రకాళి బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్ లో బిజెపి ఎమ్మెల్యే కానీ ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని.. అదే అధికారంలో ఉంటే ఇంకేం నిధులు వస్తాయని గంట రవికుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ప్రత్యేక వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు,జిల్లా పదాధికారులు,వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు,బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు కౌన్సిలర్ పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి సన్మానం



సదాశివపేట మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదాశివపేట పీహెచ్సీ సిద్దాపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే ఆయాలకు డాక్టర్లకు సిబ్బందికి సమాజ సేవ, ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు పలువురు డాక్టర్లను (సూపర్డెంట్ సత్యనారాయణ. సంగారెడ్డి నుంచి వచ్చిన శ్రీనివాస్ రెడ్డి. మేడం గాయత్రీ దేవికి) ఆయాలకు సిబ్బందికి ఏడో వార్డు పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమాల పాల్గొన్న గ్రామస్తులు మచ్చేందర్. అయూబ్. అబ్బాస్ తదితరులు పాల్గొన్నారుఈ సన్మానాలు వైద్యుల కృషిని గుర్తిస్తూ, వారిని ప్రోత్సహించే విధంగా జరిగాయి

## అయ్యప్ప మందిరానికి వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు లక్ష రూపాయల విరాళం అందజేత



సదాశివపేట మార్చ్ 9 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలోని శ్రీ అయ్యప్ప మందిర ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మహిళ దినోత్సవ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు (చిరంజీవి) పాల్గొనడం జరిగింది. ఆలయ అభివృద్ధి కొరకు ఒక లక్ష రూపాయలు(₹1,00,000) విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మందిరానికి ఎటువంటి మద్దతు కావాలన్న ముందుంటనని ఆలయ కమిటీకి హామీ ఇవ్వడం జరిగింది. దైవ సేవ చేయడంలో మనసుకు ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోనే శంకర్, ఉపాధ్యక్షులు సుధాకర్, ట్రెజరర్ రాచన్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని 2వ వార్డులో పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమం

**కౌన్సిలర్ నూకల కమల్ ఆధ్వర్యంలో సానిటేషన్ డ్రైవ్ నిర్వహణ**



మంథని,మార్చి-09 నేటి శుభోదయ: ప్రజాపాలన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ నూకల కమల్ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేయించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే సందర్భంగా వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని కౌన్సిలర్ స్వయంగా పర్యవేక్షించారు. మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి / గ్రీవెన్స్ డే కార్యక్రమం

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పీ..**


**సమస్యల పరిష్కారానికి ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు..**

**అదనపు ఎస్పీ రఘునందన్ రావ్**




సంగారెడ్డి జిల్లా మార్చ్ 9 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా వినీ, సమస్యలకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## రేపటి అత్యుత్తమ సమాజ నిర్మాణానికి నేటి విద్యార్థులే ముఖ్య వారదులు



సంగారెడ్డి మార్చ్ 9 నేటి శుభోదయ ప్రతినిధి :అన్ని రంగాలలో విజయాలకు ప్రతీకగా నిలిచే సంగారెడ్డి శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థులు మరొకసారి తమ సత్తాను చాటారు. ఇటీవల విడుదలైన (ఐ.ఎన్ .టి .ఎస్.) ఒలింపియాడ్ రెండవ దశ పరీక్ష ఫలితాలలో సంగారెడ్డి విద్యార్థులు తమదైన స్థాయిని మరియు అరుదైన ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగం మాట్లాడుతూ రేపటి అత్యుత్తమ సమాజ నిర్మాణానికి నేటి విద్యార్థులే ముఖ్య వారదులు అని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఒలింపియాడ్ రెండవ దశ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి ముఖ్య బహుమతి( గ్రాండ్ ప్రైస్)ని 7వ తరగతి చదువుతున్న విద్యార్థి.మధుపతి. హర్షాదిత్య తొమ్మిదవ తరగతి చదువుతున్న విశృత్ గౌడ్ మరియు నాలుగో తరగతి చదువుతున్న బి.ఆరాధ్య ప్రథమ బహుమతిని సాధించారని వెల్లడించారు. అంతేకాకుండా రెండవ స్థానంలో ఒక విద్యార్థులు మూడవ స్థానంలో ఇద్దరు విద్యార్థులు నాలుగో స్థానంలో ఇద్దరు విద్యార్థులు ఐదవ స్థానంలో నలుగురు విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారని దీనితోపాటుగా 195 బంగారు పథకాలను తమ విద్యార్థులకు కైవసం చేసుకున్నారని సగర్వంగా వెల్లడించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఏజీఎం శివరామకృష్ణ, ఆర్.ఐ. హరికృష్ణ , అకాడమిక్ కో-ఆర్డినేటర్ వెంకట శివ అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాము, సి ప్రోగ్రాం ఇంచార్జ్ ప్రమీల పాటిల్, ప్రైమరీ ఇన్చార్జ్ సునీత ఐపిఎల్ ఇంచార్జ్ సంతోష్ కుమార్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అలిగే జీవన్ ఏకగ్రీవ ఎన్నిక



నారాయణఖేడ్ మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గానికి చెందిన అలిగే జీవన్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తార్నాక లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంచార్జి మేజర్ చంద్రకాంత్, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్. డాక్టర్. గాలి వినోద్ కుమార్ నియామక పత్రాన్ని అలిగే జీవన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు: ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ..అలిగే జీవన్ సామాజిక న్యాయం కోసం అనేక సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు చేస్తున్న తిరుగులేని నాయకుడని అన్నారు.ఈ సందర్భం గా రాష్ట్ర అధ్యక్షులు: గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. అలిగే జీవన్ సామాజిక న్యాయం, పూలే అంబేద్కర్ ఆశయాల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

## నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన నెహ్రూ నాయక్



నారాయణఖేడ్ మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి:నూతనంగా ఎస్టి సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఖేడ్ నియోజకవర్గం అధ్యక్షుడిగా తుర్కపల్లి తండా సర్పంచ్ నెహ్రూ నాయక్ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ.. నూతన తండా గ్రామ పంచాయతీలలో ఎస్టి సర్పంచ్‌లకు ఎలాంటి సమస్యలు ఉన్నా సర్పంచుల ఫోరం ద్వారా పరిష్కారం చేస్తామని అన్నాడు. అలాగే గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారితో, స్థానిక ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో మాట్లాడి నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది సర్పంచ్‌లు, తాసిల్దార్ రాణాప్రతాప్, ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ ప్రతినిధులు మేఘ్యా నాయక్,హరిసింగ్,రాజ్ కుమార్,మోతిరాం,రమేష్, దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ,సర్దార్, సురేష్ ,శంకర్ నాయక్,వినోద్,ప్రేమ్,రవీందర్ తదితరులు పాల్గొని నారాయణఖేడ్ నియోజకవర్గ నూతన ఎస్టిసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నెహ్రూ నాయక్ గారిని ఘనంగా సన్మానించారు .

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో వై. పండరి జన్మదిన వేడుక



నారాయణఖేడ్ మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్,సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు: బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అఖిల్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్,న్యాల్‌కల్ మండలం అధ్యక్షులు: నవీన్ కుమార్ సమక్షంలో జరిగింది.నాగల్ గిద్ద మండలం పరిధిలోని ఆవుత్‌పూర్ గ్రామం నివాసి అయిన వై. పండరి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా ముందుండి ప్రజలకు సేవలందిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, ప్రజలు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వై. పండరితో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి సన్మానించారు. ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ,భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరింత సేవ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ (ఉపాధ్యాయుడు) భూమయ్య,కండక్టర్ రాజ్‌కుమార్,శాంత్‌కుమార్ తదితరులు పాల్గొని పండరికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో ప్రత్యేక పూజలు చేసిన ఖేడ్: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





నారాయణఖేడ్ మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండల్ మర్ది గ్రామంలో సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర జరగగా అట్టి కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా ఆహ్వానించగా వారు హాజరై శ్రీ రేణుక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఖేడ్ నియోజకవర్గం లో పాడిపంటలతో పశుపక్షాదులతో నిండి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి సేవ తూమ్నూర్ గ్రామ భక్తుల నుంచి ఆలయానికి రూ.65 వేల హుండీ అందజేత

**- అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే**



నారాయణఖేడ్ మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం భక్తులకు విశేష ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. ప్రతి ఆదివారం ఈ ఆలయానికి పరిసర గ్రామాల నుండి అనేక మంది భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.ఈ క్రమంలో ఆదివారం మానూర్ మండలంలోని తూమ్నూర్ గ్రామానికి చెందిన మంగలి నారాయణ,



మంగలి యాదగిరి, మంగలి మహేష్ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వారు తమ భక్తిని చాటుకుంటూ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయానికి సుమారు రూ.65,000 విలువైన హుండీని భక్తి పూర్వకంగా బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు యువత యువకులు మంగలి నారాయణ, మంగలి యాదగిరి, మంగలి మహేష్‌ల సేవాభావాన్ని ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి తో ఖమ్మంలో సింథటిక్ ట్రాక్

**క్రీడా సదుపాయాల దిశగా మంత్రి తుమ్మల అడుగులు**

**రూ.8.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల అథ్లెటిక్ ట్రాక్**

**పటేల్ స్టేడియంలో శరవేగంగా నిర్మాణ పనులు**

**పది రోజుల్లో అందుబాటులోకి రానున్న ట్రాక్**

**జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా సర్దార్ పటేల్ స్టేడియం**

**ఖమ్మం యువత, క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియం త్వరలో అత్యాధునిక క్రీడా సదుపాయాలతో కొత్త రూపుతో క్రీడలకు నూతన వేదిక కానుంది. క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.8.50 కోట్ల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ పనులు శరవేగంగా సాగుతుండగా, మరో పది రోజుల్లో పూర్తి చేసుకొని అందుబాటులోకి రానుంది. ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునిక సౌకర్యాలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కొనసాగుతోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. సుమారు రూ.8.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఖమ్మం స్టేడియం జాతీయ, అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు అనువైన వేదికగా మారనుంది.

### క్రీడా సదుపాయాల దిశగా తుమ్మల అడుగులు

ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లాలోని స్టేడియాల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణా వేదికలు, ఇతర సౌకర్యాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

### సింథటిక్ ట్రాక్‌తో అద్భుత ప్రయోజనాలు

సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం వల్ల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు లభించనున్నాయి. ఈ ట్రాక్ మన్నికైన, స్థిరమైన, సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉండటం వల్ల అథ్లెట్లు వేగవంతమైన సమయాలను సాధించడానికి సహాయపడుతుంది. అలాగే గాయాల ప్రమాదం తగ్గించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో కూడా ఈ ట్రాక్‌పై శిక్షణ కొనసాగించవచ్చు. కనీస నిర్వహణతోనే దీర్ఘకాలం ఉపయోగించుకునేలా ఇది రూపొందించబడింది. సహజ మట్టి ట్రాక్‌తో పోలిస్తే సింథటిక్ ట్రాక్ అథ్లెట్లకు మెరుగైన ఉపరితలం, సౌకర్యం అందిస్తుంది. మట్టి ట్రాక్‌పై సాధన చేసి సింథటిక్ ట్రాక్‌పై పోటీల్లో పాల్గొన్నప్పుడు సుమారు 1.5 నుండి 2 సెకన్ల వరకు తేడా రావడం వల్ల పతకాలు కోల్పోయే పరిస్థితులు ఎదురవుతాయని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అందువల్ల జిల్లా స్థాయి నుంచే సింథటిక్ ట్రాక్‌పై శిక్షణ చాలా అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

### క్రీడాకారుల్లో ఆనందం

సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న ఈ ట్రాక్ వల్ల ఖమ్మం జిల్లా యువతకు అథ్లెటిక్స్‌లో మరింత ప్రోత్సాహం లభించనుంది. ఇప్పటికే సీఎం కప్2024 క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు 12 బంగారు పతకాలు సాధించడం విశేషం. సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ పొందిన ఈ క్రీడాకారుల విజయాలు జిల్లాలో అథ్లెటిక్స్‌కు ఉన్న ప్రతిభను చాటుతున్నాయి. ఇప్పుడు సింథటిక్ ట్రాక్ అందుబాటులోకి వస్తే జిల్లాలో మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు పెరుగుతాయని క్రీడాభిమానులు భావిస్తున్నారు. ఖమ్మం నగరంలో ఈ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.- ట్రాక్ ప్రత్యేకతలు సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్. రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మాణం, అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు చేశారు. అన్ని వాతావరణాలకు అనుకూలం, గాయాల ప్రమాదం తగ్గింపు, వేగవంతమైన ప్రదర్శనకు సహకారం,జాతీయ, అంతర్జాతీయ పోటీల నిర్వహణకు అనువైన వేదిక కానుంది.

## మహేశ్వరంలో ఉపసర్పంచ్ వార్డు మెంబర్లకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన 3వ వార్డు మెంబర్ నయింఖాన్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల కేంద్రంలో సోమవారం నుండి ఐదు రోజులపాటు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు మరియు ఉపసర్పంచ్ లకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు మొత్తం 10 గ్రామపంచాయతీల ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా రావాలని అధికారులు సూచించారు ఈ యొక్క కార్యక్రమానికి పెద్దపులి నగరం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు హాజరయ్యారని 3వ సభలో నయీమ్ ఖాన్ తెలియజేశారు

## ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన ప్రిన్సిపాల్ డా. బండి రాజుకు ఘన సన్మానం



నేరెడ్ మెట్, మార్చి 9:ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమానికి సమన్వయకర్తగా టీజీసీటీఏ (టీజీసీటా ) అధ్యక్షుడు డాక్టర్ బ్రిజేష్ వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా టీజీసీటీఏ కార్యదర్శి డాక్టర్ బి. శ్రీనివాస్ గౌడ్, సంఘ బాధ్యులు డాక్టర్ పుట్ట సుభాష్ రెడ్డి హాజరై డాక్టర్ బండి రాజు విద్యా రంగానికి అందించిన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్. యాదగిరి, డాక్టర్ జి.ఎన్. జగన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ గుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవిరాజు మాట్లాడుతూ బండి రాజు నాయకత్వంలో కళాశాల విద్యా, పరిపాలనా రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.సన్మానానికి స్పందించిన డాక్టర్ బండి రాజు తనపై చూపిన ప్రేమాభిమానాలకు అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతికి కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు.

## హైదరాబాద్ లో విజయ వంతంగా మెగా రైతు మేళా

**- రైతు నేత నల్లమల వెంకటేశ్వరరావు కు పురస్కారం**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: మార్చి 8, 9 తేదీలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం, రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ సహకారంతో "మెగా రైతు మేళా 2026" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అభ్యుదయ రైతులు పాల్గొని వ్యవసాయంలో అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, కొత్త సాంకేతికతలు, పంటల అభివృద్ధిపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు అభివృద్ధి చెందిన రైతులు వివిధ విభాగాల్లో ఉత్తమ రైతు పురస్కారాలు అందుకున్నారు. సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) జాతీయ ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ అగ్రి అండ్ హార్టికల్చర్ సొసైటీ అడ్వైజర్ అయిన నల్లమల వెంకటేశ్వరరావు ఉత్తమ రైతు నాయకుడిగా ఎంపికై, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.అలాగే విత్తన ఉత్పత్తి రంగంలో విశేష సేవలు అందించినందుకు ఖమ్మం జిల్లా మేడిపల్లి గ్రామానికి చెందిన పి. భాస్కరరావు కి ఉత్తమ రైతు పురస్కారం లభించింది. ఆయిల్ పామ్ సాగులో విశేష ప్రగతి సాధించినందుకు సత్తుపల్లి మండలానికి చెందిన వేంపాటి లక్ష్మీనారాయణ కి కూడా ఉత్తమ రైతు పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం వైస్ చాన్సలర్ ఎ. జానయ్య, వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుచరిత దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, పంటల వైవిధ్యీకరణ, ఉద్యాన పంటల అభివృద్ధిపై నిపుణులు అవగాహన కల్పించారు. ఖమ్మం జిల్లాకు చెందిన రైతులు ఈ కార్యక్రమంలో పురస్కారాలు అందుకోవడం జిల్లాకు గౌరవకారణంగా నిలిచింది.

## స్థానిక పరిపాలన లో ఉన్న ప్రాధాన్యత చట్టసభల్లో లేదు

**- ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి**

**- ఉత్పత్తి లోను అంతరిక్ష పరిశోధనల్లో మహిళలు అగ్ర భాగం**

**- మాజీ ఎంపీపీ, మహిళా రైతు కో కన్వీనర్ బొంతు సమత**



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: స్థానిక పరిపాలన లో కల్పించిన ప్రాధాన్యత చట్టసభల్లో ఇవ్వడం లో ఆలస్యం చేయడం లో అర్థం లేదు అని ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ అన్నారు. తెలంగాణ రైతు సంఘం, ఐద్వా సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సెమినార్ లో భారతి, రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మూలం గా ప్రజలు నష్టపోతున్నారు అని అన్నారు. యుద్ధం లోను కరువు కాటకాలు సంభవించిన మొదటి నష్టపోయేది మహిళలు అన్నారు, రైతు మహిళా కో కన్వీనర్, మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి మూలమైన ఉత్పత్తి లోను అంతరిక్ష పరిశోధనల్లో ను అగ్రభాగాన నిలిచిన చరిత్ర మహిళలకు ఉందని అన్నారు. మరోవైపు రోజు, రోజు కు మహిళలు పై దాడులు పెరుగుతున్నాయి అని అన్నారు . సమస్యలు పరిష్కారం కోసం శ్రామిక మహిళా దినోత్సవం కు కారణమైన త్యాగాల చరిత్ర ను అర్థం చేసుకుని పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సైన్స్ ఉద్యమ రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మహిళా సంఘం వైరా పట్టణ అధ్యక్షులు తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చే పరీక్షా సామాగ్రి పంపిణీ




ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలపరిధిలోని యడవల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు పరీక్షా సామాగ్రి అందించారని ప్రధానోపాధ్యాయులు యం. నాగలక్ష్మి తెలిపారు.నిరుపేద విద్యార్థులకు ఉపయుక్తంగా అడిగినదే తడవుగా పరీక్షా సామాగ్రి అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు.సోమవారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరీక్షాసామాగ్రిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిశ్రీనివాసరావు, యం. ఆనందకుమార్, ఆర్. లింగయ్య, పిపద్మావతి, ఎస్. సునీత, వి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉచిత వాహనాల పంపిణీ



మల్కాజిగిరి, మార్చి 9:మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత వాహనాల పంపిణీ కార్యక్రమం సోమవారం అల్వాల్‌లోని సఖి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు బ్యాటరీ సైకిళ్లు, బ్యాటరీ వీల్‌చైర్లు, మోటార్ వాహనాలను అందజేశారు.గత 2025 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు ఈ వాహనాలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేసింది. వాహనాలతో పాటు రిజిస్ట్రేషన్, హెల్మెట్, ఒక లీటర్ పెట్రోల్ కూడా ప్రభుత్వం తరఫున అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో, ఎంఆర్‌వో, వికలాంగుల జిల్లా శాఖ అధికారి శారద, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి పాల్గొన్నారు. అలాగే వికలాంగుల సంఘాల నాయకులు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్, టీవీవీహెచ్‌ఎస్ అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, జి. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# "నల్లమల" కు రైతు పురస్కార అవార్డ్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మార్చి నెల 8,9 వ తేదీలలో మెగా రైతు మేళా ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించిన ఈ రైతు మేళా లో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వేలాది మంది రైతుల తో పాటు రైతు ఉత్పత్తి దారుల సంఘాలు,జాతీయ స్థాయి వ్యవసాయ పరిశోధకులు - విధాన రూపకర్తలు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకొని ప్రకృతి, సేంద్రియ సాగు వైపు అడుగులు వేయాలని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఏక పంట విధానానికి స్వస్తి చెప్పి మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను పండించి లాభాలు పొందాలని రైతులకు సూచించారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ రైతు మేళా లో నూతన యంత్ర పరికరాలు నూతన వంగడాల తో రాష్ట్ర వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ , వివిధ కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. మేళా ముగింపు వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఎంపిక చేసిన వారికి ఉత్తమ రైతు అవార్డులు ప్రదానం చేసి సత్కరించడం జరిగింది.జాతీయ స్థాయిలో రైతు లకు విశిష్ట సేవలు అందించిన రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు తో పాటు మన జిల్లా లోని అభ్యుదయ రైతులైన సత్తుపల్లి మండలం వి లక్ష్మినారాయణ, నేలకొండపల్లి మండంలం పి భాస్కర్ రావు, మధిర మండలం కే శ్రీవల్లి లకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు డి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డు లు అందించడం జరిగింది.




## 'సర్వజ్ఞ' లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక వీడిఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాన హక్కులు, చరిత్రలో ఆధునిక సమాజంలో మహిళలు సాధించిన విజయాలను గుర్తు చేశారు. మహిళల ప్రాముఖ్యతను తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి వారికి సమాన అవకాశాలు కల్పించాలని సందేశం ఇచ్చారు. మహిళలు కుటుంబం మాత్రమే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్య ద్వారా మహిళల సాధికారత మరింత బలపడుతుందని అన్నారు. ఉపాధ్యాయురాలకి ప్రశంసా పత్రలు అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమం విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవం, సమానత్వం, బాధ్యతను పెంపొందించడానికి ఎంతో ప్రేరణగా నిలిచింది. కార్యక్రమం చివరలో కృతజ్ఞతలు తెలియజేసి విజయవంతంగా ముగించారు.

## బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల ఎమ్మార్వో కు వినతి పత్రం పల్నాటి యాదయ్య




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 09:) బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేయడం జరిగింది. అన్నారు డిప్యూటీ తహసిల్దార్ నరేష్ కి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదయ్య మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికను బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు. డిమాండ్స్ :1. మార్చి 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నం 2. జనగణలో కుల గణనా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం 3. బీసీ ల కు కూడా అట్రాసిటీ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నాం.4. కేంద్ర ప్రభుత్వంలో కూడా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 5. బీసీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా చిన్న వ్యాపారస్తులకు 10 లక్షల రూపాయలను వ్యక్తిగత రుణం కింద ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం 6.కేంద్రంలోను,రాష్ట్రంలోను నామినేటెడ్ పోస్టులలో 50% రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము 7. రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం 8. విద్య హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్యా ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, అధ్యక్షులు బ్రహ్మచారి, దేవేందర్ గౌడ్, చాకలి కుమార్, బి. రామచంద్రయ్య, పి. యాదయ్య. టీ చంద్రయ్య, డి. పోచయ్య, కాళిదాసు, సి, హెచ్. రామస్వామి కే రాములు

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ.

### దాత ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 9:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమి నేడు గ్రామంలో బజార్ బిక్షపతి మాట్లాడుతూ, భవిష్యత్తులో మన గ్రామంలో చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నా వంతు సాయం కచ్చితంగా ఉంటుందని ఆయన తెలిపారు.జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థులకు సోమవారం రోజున పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా హెచ్ఎం మారోజు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిధంగా పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా 100% రిజల్ట్ తీసుకురావాలని కోరారు నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు మన పాఠశాలకు దాత అయినటువంటి బజారు బిక్షపతి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో శివలింగానికి అభిషేకం.

### శివ స్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి.

### ప్రతి సోమవారం కంఠమహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు.

### దాతల సహకారంతో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తారు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 9:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో శివ స్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేకం కంఠమహే శ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన గౌడ సంఘంపెద్దలు గ్రామస్తులు అనంతరం ఎన్నుదుల మ హేష్ సుంకరి రఘునాథ్ గౌడ్ దాతల సహకారంతో ఈ రోజు అన్నదాన కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారం భించిన గౌడ సంఘం అధ్యక్షుడు తంగడపల్లి నరేందర్ గౌడ్ పెద్దలు మాడుగుల కృష్ణ గౌడ్ ఈసం దర్భంగా శివ భక్తుడు లొంగరీ యాదగిరి మాట్లాడుతూ గౌడ సంఘం పెద్దలుఅయ్యప్ప గురుస్వా ములు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరి దాసు గ్రామ పెద్దలు దాతల సహకారంతో ప్రతి సోమ వారం శివలింగానికి అభిషేక కార్యక్రమం ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాం అ ని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామస్తులు వేదిరె రమణారెడ్డి పాండాల రాములు గౌడ్ అంతటి రాజు గౌడ్ పాండాల జంగయ్యగౌడ్ అయ్యప్ప గురుస్వామి లొంగరి దాసు మాధగోని జంగయ్య గౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్ నూకం బాలరాజ్ ముదిరాజ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ సిద్ధగోని రమే ష్ గౌడ్ తవిటి నరసింహ ముదిరాజ్ కొత్తపల్లి శేఖర్ గౌడ్ శివ భక్తుడు బోద్రమోనిఅంజయ్య ముదిరాజ్ గంట సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తితో... అద్భుత ఫలితాలు సాధ్యం

### మహిళలు మానసిక దృఢత్వంపై దృష్టి పెట్టాలి

### వివిధ రంగాల ప్రముఖ మహిళలకు సత్కారం

### కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు



గజ్వేల్ నియోజకవర్గం 09 మార్చి 2026 : నేటి శుభోదయ :మహిళలు తలుచుకుంటే అద్భుత ఫలితాలు సాధిస్తారని కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా గౌరారంలోని కావేరి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "శక్తి నేషనల్ లీడర్‌షిప్ కాంక్లేవ్ 2026 ఘనంగా నిర్వహించారు. అయితే విద్యార్థులు, అధ్యాపకులలో స్ఫూర్తిని నింపేందుకు ప్రముఖ మహిళా సాధకులను ఒకే వేదికపైకి తేగా, ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా మహిళా నాయకత్వం, ఆత్మస్థైర్యం, సమాజానికి వారు చేసిన సేవలు పేర్కొంటూ స్ఫూర్తిని నింపారు. విద్య, ఉపాధి, నాయకత్వంలో వారికి సమాన అవకాశాలు దక్కితేనె సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. "శక్తి" కార్యక్రమాన్ని ఆయన అభినందిస్తూ, ఇంతటి విజయం సాధించిన మహిళలు క్యాంపస్‌కు రావడం విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరడానికి, సంప్రదాయ అడ్డంకులు అధిగమించడానికి ఎంతో ప్రేరేపిస్తుందని తెలిపారు. ఆభాస రిహాబ్ సెంటర్ డైరెక్టర్ గాయత్రి అరవింద్, ఎస్ఎంఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మంజుల రావు, ఐసిఏఆర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త కెబిఆర్ఎస్ విశారద, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత సోఫియా సూఫీ, స్ట్రాటజీ మరియు బిజినెస్ మాజీ సీఈఓ వైశాలి నియోజియా, క్లాసికల్ డ్యాన్సర్, గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత విదుషి దీక్ష లను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు సత్కరించారు. కాగా మొదటగా వారు ప్రసంగిస్తూ నేటి పోటీ ప్రపంచంలో మానసిక ఆరోగ్యం, స్వస్థత, సహానుభూతి అవసరమని అన్నారు. విద్యార్థులు మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల స్వాతంత్ర్యానికి ఆర్థిక సాధికారత కీలకమని చెప్పారు. యువతులు ఆర్థిక అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని, ఉద్యోగశీ కోసం చూడకుండా తామే ఉద్యోగాలు సృష్టించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలకు లింగభేదం ఉండదని గుర్తుచేశారు.ఓర్పు, ధైర్యం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని, తనపై తనకున్న నమ్మకం శారీరక, మానసిక అడ్డంకులు అధిగమించేలా ఉండాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ రంగంలో నాయకత్వ పాత్రలు పోషించాలని, వ్యక్తిత్వ నిర్మాణం, ఆత్మవిశ్వాసశీ పెంపొందించడంలో సంస్కృతి పాత్ర, సంప్రదాయాన్ని గౌరవిస్తూ సొంత కళాత్మక గుర్తింపు పొందాలని చెప్పారు. విద్యార్థిని అంజలి బృందశీ స్త్రీతత్వాన్ని కీర్తిస్తూ చేసిన ప్రదర్శన ఉత్సాహాశీ నింపింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ భాస్కర రావు కార్యక్రమ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీలో జరిగిన వేడుక చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, డైరెక్టర్ హర్ష పోలసాని, డీన్స్ డాక్టర్ కొండ శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి

### ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### - బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం

### నిర్వహించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వ కర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 2025-26 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఏ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటీసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ




కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఎస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్బీఐ ఎల్డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజీత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు ఉచిత గాలికుంటు

### వ్యాధి నిరోధక టీకాలు : జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ పురందర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమములో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో ప్రతి సంవత్సరం (6) నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వటం జరుగుతోందని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బి. పురందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలలో పశువైద్య బృందాలు ప్రతీ గ్రామాన్ని సందర్శించి, (3) నెలల వయస్సు దాటిన గేదె జాతి, గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు 10 మార్చి, 2026 నుండి 9 ఏప్రిల్, 2026 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ముందుగా నిర్ణయించిన తేదిల వారిగా ఆయా గ్రామాలకు వచ్చి ఉచితంగా టీకాలు వేయటం జరుగుతుందని అన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాలదిగుబడి గణనీయంగా తగ్గటం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గటం వలన రైతులకు అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుందని పశుసంవర్ధక అధికారి అన్నారు. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సరక్షితమైనవని, రైతు సోదరులందరు తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపు కొరకు చెవిపోగును వేయించి వివరాలు భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేసుకోవాలని, విలువైన పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకొని మన రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించటానికి సహకరించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరపున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలంలో సారధి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని, తమకు ఆర్థిక సహాయం చేసి, మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం పట్టణానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరి అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తలకొండపల్లిలో మెగా హెల్త్ క్యాంప్


### తలకొండపల్లి ప్రాథమిక కేంద్రం డాక్టర్ స్నేహ లత





నేటిశుభోదయ: తలకొండపల్లి :రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల ప్రకారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలకొండపల్లి లో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ స్నేహ లత పేర్కొన్నారు. మండలం ప్రజలందరూ తేదీ.-10-3-2026 నా సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నారు. మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ పి, సిరి చందన్ గైనకాజీస్ట్, డాక్టర్ ఏ సౌందర్య చిన్న పిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ సరయు లాస్య రెడ్డి, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్ డెంటల్ పండ్లు, డాక్టర్ శ్రావ్య జనరల్, మెడికల్, తో పాటు ప్రతి ఒక్క వైద్య నిపుణులు ఉంటారు కాబట్టి మండలంలోని ప్రతి గ్రామాల ప్రజలు మెగా హెల్త్ క్యాంప్ ని సద్వినియోగం తీసుకోవాలని వైద్య నిపుణులు కోరుకుంటున్నారు. పేద ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ క్యాంపును పాల్గొని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి ,మార్చి-09 నేటి శుభోదయ:పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ.....మండల రెవెన్యూ అధికారి నూతన కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మండలంలో రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని సూచించారు.మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్ల పై ఎక్కడ చెత్త ఉండటానికి వీలు లేదని, పిచ్చి మొక్కలు, తొలగించాలని, ఖాళీ స్థలాలో చేత్త పేరుకు పోకుండా సంబంధిత యాజమాన్యులు బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గ్రహం ను ఆకస్మికంగా తనిఖీ చేసి డైనింగ్ హాల్, కిచెన్ పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని, వార్డెన్ సమయపాలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాటించాలని విధులలో నిర్లక్ష్యం చెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జగదీశ్వరరావు, రామ్మోహన చారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ప్రజావాణిలో (99 ) ఫిర్యాదులు.

**జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి.**

**ప్రజావాణికి వచ్చిన సమస్యలు పెండింగ్ లో పెట్టకుండాపరిష్కరించాలి.**

**సంబంధిత అధికారులను ఆదేశించారు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 9:ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులుఅందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని



ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 19, ఇతర శాఖలకు 80, మొత్తం 99 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి మార్చి - 09 నేటి శుభోదయ:అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భోజన్న పేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో నిర్మాణ పనులను కొందరు అనుమతి లేదంటూ అడ్డుకుంటున్నారని, ఇంటర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి చుట్టూ పరిశుభ్రతా పాటించండి దేవేందర్ నాయక్

**తడి చెత్త = పొడి చెత్త వేరు చేయాలి**

**పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి అందరూ సహకరించండి సర్పంచ్ దేవేందర్ నాయక్**





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చు 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామపంచాయతీ అనుబంధ మైలార్ బై తండా లో సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కే ఎల్ ఆర్ చొరవతో.. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడం ఎంతో అవసరమని గ్రామ సర్పంచ్ దేవేందర్ . నాయక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెలి జర్ల గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ,గ్రామ సర్పంచ్ దేవేందర్ . నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే పద్ధతిపై వివరించారు. తడి చెత్తను వంటగది అవశేషాలు, కూరగాయల తొక్కలు వంటి వాటిగా, పొడి చెత్తను ప్లాస్టిక్, కాగితాలు, ఇతర వ్యర్థాలుగా వేరు చేసి చెత్త సేకరణ వాహనానికి అందించాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్. నాయక్ మాట్లాడుతూ...పరిశుభ్రమైన సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా గ్రామంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని తెలిపారు.ప్రతి ఇంట్లో చెత్తను వేరు చేయడం అలవాటు చేసుకుంటే గ్రామంలో పరిశుభ్రత పెరుగుతుందని,ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.గ్రామాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యంగా ఉంచడం కోసం గ్రామ ప్రజలు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీ చేపట్టే పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉప సర్పంచ్ మహేందర్ వార్డ్ నెంబర్ ఎం దేవా పద్మ కె రజిత, ఎం రవి, ఎం లావణ్య, ఎం జ్యోతి,ఎం ధర్మ ఎం మోహన్ ఎం శ్రీను విలేజ్ సెక్రట్ నవీన్, యాదవ్, ఎం శ్రీనివాస్, ఎం గణపతి,ఎం రమేష్,తదితులు పాల్గొన్నారు

# మంథనిలో మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినిలకు సన్మానం



మంథని, మార్చి-09 నేటి శుభోదయ :సమాజంలో మహిళల హక్కులు, సమాన అవకాశాల కోసం ప్రారంభమైన ఉద్యమాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో, ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి సూచించిన నినాదం "సమానత్వంతో ఆలోచించి, తెలివిగా నిర్మించి, మార్పు కోసం సృజనాత్మకంగా పనిచేయడం" ను ఆదర్శంగా తీసుకుని మంథని మండల కేంద్రంలో ఎస్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దాసరి లక్ష్మితో పాటు మంథని మండలంలో ఉపాధ్యాయినిలుగా పనిచేస్తున్న వారిలో నుండి పది మంది ఉపాధ్యాయినిలను, ముగ్గురు సీఆర్పీలను సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు జె.సురేష్, ఈ.నరసింహారావు, ఎస్టియు రాష్ట్ర బాధ్యుడు వి.సహేందర్, మంథని మండల అధ్యక్షుడు ఎం.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం.రాము, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బి.చంద్రశేఖర్, ఎన్.లక్ష్మణ్, సీఆర్పి మల్లన్న పాల్గొన్నారు.

# అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి

**ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు**

**హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై సూచనలు జారీ చేసిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పి.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి. లు నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి., జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోనేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పి.వి. టీకా వేస్తామని, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని, ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని, వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పి.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు.గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రాలకు అందించాలని అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా ఆందోళన

**- కల్వకుంట్ల కవిత అరెస్ట్**

**ఖమ్మం జెడ్పీ సెంటర్ దిగ్బంధం, కవితతో చర్చలు జరిపిన ఆర్డీవో - కలెక్టర్ వచ్చి హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తానని కవిత స్పష్టీకరణ - పోలీసుల ఓవరాక్షన్, కల్వకుంట్ల కవిత, విశారదన్ మహారాజ్ సహా పలువురి అరెస్ట్ - మహిళా కానిస్టేబుళ్లు లేకుండా కవిత సహా మహిళ నాయకుల అరెస్ట్ - వెలుగుమట్ల బాధితులు, జాగృతి నాయకులు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులను దుర్భాషలాడుతూ తోసేసిన పోలీసులు**

**అరెస్ట్ సందర్భంగా తోపులాట, పలువురికి గాయాలు, సొమ్మసిల్లిన మరికొందరు - పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జాగృతి నాయకులు - నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై మహిళ కమిషన్ కు జాగృతి నేతల ఫిర్యాదు**

**- తొలుత వెలుగుమట్ల బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పిన కవిత - బాధితుల ఇళ్లు కూల్చిన చోటే వారికి కొత్త ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ - ఈ ప్రభుత్వానికి, నాయకులకు ఆడబిడ్డల ఉసురు తగులుతుందన్న కవిత**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని జెడ్పీసెంటర్ లో వెలుగుమట్ల బాధితుల పక్షాన ధర్నాకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్ సహా జాగృతి నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఓవరాక్షన్ చేశారు. మహిళ కానిస్టేబుళ్లు లేకుండానే కల్వకుంట్ల కవిత సహా మహిళ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో పలువురు గాయపడగా, మరికొందరు సొమ్మసిల్లిపడిపోయారు. గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్ కు తరలించాలని కవిత డిమాండ్ చేశారు. అరెస్టు సమయంలో నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారు. దీంతో పోలీసుల తీరుపై జాగృతి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ కానిస్టేబుళ్లు లేకుండా మహిళలను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మహిళల పట్ల అమానుషంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నిబంధనలు ఉల్లంఘించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని జాగృతి నాయకులు మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

**- ఖమ్మం జెడ్పీ సెంటర్ లో ఆందోళన**

తొలుత వెలుగుమట్ల బాధితులను కవిత పరామర్శించారు. ఆ తర్వాత వెలుగుమట్ల బాధితులతో కలిసి కలెక్టరేట్ కు ర్యాలీగా వెళ్తూ జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. కలెక్టర్ వచ్చి వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. ఖమ్మం ఆర్డీవో చర్చలు జరిపినప్పటికీ స్పష్టమైన హామీ రాకపోవటంతో ఆందోళన కొనసాగించారు. దీంతో పోలీసులు ఓవరాక్షన్ కు దిగారు. జాగృతి నాయకులు, వెలుగుమట్ల బాధితులు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులను దుర్భాషలాడుతూ తోసేశారు. విచక్షణరహితంగా వ్యవహరిస్తూ వారిపై బలప్రయోగం చేసి అదుపులోకి తీసుకున్నారు.

**- ప్రభుత్వానికి ఉసురు తగులుతుంది**

వెలుగుమట్ల లో బుల్డోజర్లతో ఇళ్లను నేలమట్టం చేసిన ప్రభుత్వానికి, నాయకులకు బాధిత మహిళల ఉసురు తగులుతుందని కవిత అన్నారు. అంబేద్కర్ భవన్ లో వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన తర్వాత ఆమె మాట్లాడారు. వెలుగుమట్లలో బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందన్నారు. ఎగ్జామ్స్ సమయంలో పుస్తకాలతో సహా రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయటం ఆవేదన కలిగించిందన్నారు. బాధితుల ఆవేదన కొంతమంది రాజకీయ నాయకులకు ఎగ్జిబిషన్ మాదిరిగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మీ ఇళ్లను కూల్చేసే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు పాపాలు కడుక్కునే ప్రయత్నంలో బాధితులకు భోజనం పెడుతున్నారన్నారు. తాను ఎక్కడున్న సరే మహిళలు, పేదల పక్షాన ఉంటానని అన్నారు. వెలుగుమట్ల బాధితుల సమస్య పరిష్కారం అయ్యేవరకు వారి పక్షాన పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. విశారదన్ మహారాజ్ తో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ, ప్రజా సంఘాలు కూడా బాధితులకు మద్దతుగా ఉన్నారన్నారు. అందరం కలిసి వెలుగుమట్ల బాధితుల సమస్య పరిష్కారమయ్యే వరకు వదలమని చెప్పారు. ముఖ్యమంత్రి సహా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బాధితుల ఇళ్లు కూల్చిన చోటే వారికి కొత్త ఇళ్లు కట్టించాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేదల మీద జులుం నడుస్తోందని, వారి ఇళ్ల మీదకు బుల్డోజర్లు పంపుతూ అన్యాయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఓ వైపు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ఆ రాజ్యాంగాన్ని కూనీ చేసేలా పేదల మీదకు బుల్డోజర్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి


**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు .**

**ప్రజావాణికి 41 పిర్యాదులు.**

సంగారెడ్డి, మార్చి 9 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులే హాజరుకావాలని, సమయపాలన పాటించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఇన్‌చార్జ్) పాండు అన్నారు.జిల్లాఅధికారులు హాజరుకాకుండా, వారి సహాయకులు హాజరవుతున్న విషయం గమనించామని, ఇకపై అలాంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేసారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రివేన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 పిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తారని, వారి సమస్యలను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే కాకుండా, తగిన పరిష్కార మార్గాలను కూడా చూపించాలని సూచించారు. ప్రజా సమస్యల పై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి , నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , ఆర్డీఓలు ,వివిధ శాఖల జిల్లా అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/ పెద్దపల్లి, మార్చి- 09 నేటి శుభోదయ:పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం ప్రాంగణంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రధాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.....ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ రెడ్కో) ఆధ్వర్యంలో ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై విశిష్ట ప్రచారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కార్బన్ ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ పథకం పై విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 10 మంది లబ్ధిదారులు తమ ఇంటి రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మూడు కిలో వాట్ల సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 78,000 సబ్సిడీ అందిస్తుందని, ప్రతి నెల దాదాపు 2000 రూపాయల వరకు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చని తెలిపారు. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ హితమని మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. పీఎం సూర్య పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్ఈ వి. గంగాధర్, డీ.ఈ రాజ బ్రహ్మయ్య చారి, రెడ్ కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ గౌరవం సమాజ అభివృద్ధికి పునాది

**దేశ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర డాక్టర్ కాపా చంద్ర కళ మురళీకృష్ణ**




వైరా నేటి శుభోదయం:అంతర్జాతీయం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కె వి సి ఎం రెసిడెన్షియల్ స్కూల్ నందు క్లబ్బుల అధ్యక్షులు వై బుచ్చి రామారావు . జాలా పుల్లారావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ పాసుంగల పాటి రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు. ఒక చిన్నారిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, శక్తి స్వరూపిణిగా ఇలా స్త్రీ జీవితంలో ఎన్నో పాత్రలు పోషిస్తూ, కుటుంబ బాధ్యతలను తన భుజాలపై మోస్తుంది అని, మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని,మహిళలకు విద్య, ఆత్మవిశ్వాసం, అవకాశాలు కల్పిస్తే వారు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. లయన్స్ కంటి



హస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నేటి మహిళలు విద్య, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాజకీయ రంగంలో కూడా ఈరోజు మహిళలు దూసుకుపోతున్నారనిఈ రోజు కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు కాకుండా, మహిళల హక్కులతో పాటు, సమాజంలో వారికి ఉండాల్సిన గౌరవాన్ని గుర్తుచేసుకునే రోజు అని పూర్వం నుండి ఇప్పటి వరకు, ఎందరో మహిళలు ఎన్నో అడ్డంకులను ఎదిరించి, ఆత్మగౌరవంతో నిలబడి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకుంటూ. శాస్త్ర సాంకేతిక రంగం నుండి అంతరిక్షం వరకు, క్రీడల నుండి రాజకీయాల వరకు,స్త్రీలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు అని అన్నారు. ప్రిన్సిపల్ పాసంగుల పాటి రాధికమాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో కీలక స్థానాన్ని కలిగి ఉన్నారని, విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా మహిళా సెలబ్రేషన్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్బు సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ ఉయ్యూరు రామకృష్ణ గజ్జల కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు గజ్జలమణి నాళ్ల నాగమల్లేశ్వరి సుగ్గల మాధవి రంగా వాసవి నూకల అన్నపూర్ణ మిట్టపల్లి అనురాధ జాలమహాలక్ష్మి 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి మాదినేని నాగరాణి ఏడు నూతల శ్రీదేవి చింతోజు సీత పెనుగొండ ఉపేందర్ రావ్ రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి ఏపూరి రాజారావు గంగవరపు కిషన్ రాయి టీచర్లు బి శారద జరీనా బేగం పావని పి శారద ఎస్ కే గౌసియా మౌనిక తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగంపై కోర్టులో పిటిషన్



మంథని, మార్చ్-09 నేటి శుభోదయ:మంథని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డులో జరిగిన అధికార దుర్వినియోగంపై పెద్దపల్లి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు 11వ వార్డులో బీఆరెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పుప్పాల తిరుపతి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాపెట్టే కార్యక్రమంలో భాగంగా అధికార దుర్వినియోగం చేస్తూ ఒక ప్రభుత్వ టీచర్ చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంగా తాము అతన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ టీచర్ కొమురోజు శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారన్నారు. తన ఓటమికి ఓటర్లను ప్రలోభ పెట్టి డబ్బు, మద్యం, చీరలు పంపిణీ చేయడమే కారణమన్నారు. ప్రభుత్వ అధికారులను ఎన్నికల ప్రలోభాలకు వాడుకోవడం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. కాబట్టి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన ప్రభుత్వ టీచర్ ను విధుల్లోంచి తొలగించడంతో పాటు ప్రలోభాలతో గెలిచిన అభ్యర్థిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. గతంలో ఇలాంటి ఘటనలపై పిటిషన్ వేసిన సందర్భాలలో ప్రభుత్వ అధికారులను విధుల నుండి తొలగించడంతో పాటు అభ్యర్థిపై అనర్హత వేటు పడిందని తనకూ అదే తరహా న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేజీబివి సమగ్ర శిక్ష యుఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలుపరిష్కరించాలి

**టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథ్.**

**టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు డాక్టర్ ఎండి అజ్మత్ ఖాన్.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 9:మంచాల మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో కార్యక్రమం చేయడం జరిగింది.కేజీబీవీ, సమగ్ర శిక్ష,యూ.ఆర్.ఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాటానికి సిద్ధం కావాలని రంగారెడ్డి జిల్లా టి.ఎస్.యూ.టి.ఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ పిలుపునిచ్చారు.మంచాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆయన కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులు మండల విద్యావనరుల కేంద్రం సి.ఆర్.పి.లు గిరీష్, జగదీశ్‌లతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కస్తూరిబా గాంధీ విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్లను ప్రిన్సిపాళ్లుగా నియమించాలని, సి.ఆర్.టి., సి.ఆర్.పి., పి.ఈ.టి లను (ఎస్.ఏ.)లుగా పరిగణించి కనీస మూల వేతనం చెల్లించడంతో పాటు వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి తుల్జా రామ్, మండల ఉపాధ్యక్షులు యాదయ్య, సి.ఆర్.పి.లు గిరీష్, జగదీశ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఉపాధ్యాయులు విశారద, పద్మ తదితర ఉపాధ్యాయులు మరియు పాఠశాల సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమారులో వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ ప్రారంభం



చిన్నంబావి, మార్చి 09 ( నేటి శుభోదయ):వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారు గ్రామ రైతు వేదికలో సోమవారం వార్డు సభ్యుల రెండో విడత శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి (ఎంపిఓ) రామస్వామి,ఈ శిక్షణా తరగతులకు ఇంచార్జిగా వహిస్తూ మాట్లాడుతూ ఈ రోజు నుండి వరుసగా ఐదు రోజుల పాటు నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామ అభివృద్ధి, పంచాయతీ రాజ్ చట్టం-2018 మరియు వార్డు సభ్యుల విధులు, బాధ్యతలపై ఈ ఐదు రోజుల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిధిలోని పెద్దమార్, చిన్నామార్, వెల్టూర్, కొప్పునూర్, లక్ష్మీపల్లి, కాలూర్, అయ్యవారిపల్లి, చెల్లేపాడు మరియు చిన్నంబావి గ్రామాలకు చెందిన మొత్తం 78 మంది ఎంపికైన వార్డు సభ్యులు పాల్గొన్నారు. కాగా, 28 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ.. కేటాయించిన వార్డు సభ్యులందరూ ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి విధిగా హాజరై,ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ పాలనపై పట్టు సాధించాలని పత్రికాముఖంగా వారు కోరారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న సాదిక్ అలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులా పురం మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ టు 13వ వార్డు లో ఇఫ్తార్ విందు మదీనా ఏ మస్జీద్ లో జరిగింది. ఈ ఇఫ్తార్ విందులో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, వార్డ్ మెంబెర్ బైరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ప్రతిరోజు మస్జీద్ ఆవరణ లో 19 వ రోజా ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సదర్ మహమ్మద్ మోయిన్, యాసిన్ సాహెబ్ రాజ్యాంగ ప్రదర్శన వేదిక డాక్టర్ నజీరుద్దీన్ షైక్ జాఫర్ మస్తాన్ సాహెబ్, మహమ్మద్ అప్సర్ షేక్ జానీ మియా ఎండి అబ్దుల్ జబ్బార్ ఖాసీం వాజీద్ సాహెబ్ పఠాన్ జాన్ ఖాన్ సాహెబ్ అహ్మద్, షేక్ మహబూబ్, తదితరులు 19 వ రోజు జరిగిన పవిత్ర ఇఫ్తార్ దావతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు మసీదు కమిటీ ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



# షాద్‌నగర్‌లో ఉత్సాహంగా '5కే రన్'..

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**హాజరైన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు, అధికారులు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 09 :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 ప్రణాళిక కార్యాచరణలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో 5కే రన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి పరుగును ప్రారంభించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ 5కే రన్, షాద్‌నగర్ ముఖ్య కూడలి వరకు సాగింది. ఆరోగ్య అవగాహన, ప్రభుత్వ లక్ష్యాల సాధన ధ్యేయంగా సాగిన ఈ పరుగులో విద్యార్థులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మార్గమధ్యలో యువత ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పరుగును కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికల్లో ప్రజలను, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ఉత్తమ మహిళావ్యాపారవేత్తగా 'కూరపాటి మంజుల' ఎంపిక

**- తెలంగాణ భాష సంస్కృతిక శాఖ, మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ చే 'గోల్డన్ నంది' అవార్డు బహుకరణ**




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాష సంస్కృతిక శాఖ, మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ,ఎం జి ఎఫ్ టి వి చే ఖమ్మం నగరానికి చెందిన వ్యాపార వేత్త కూరపాటి మంజుల గోల్డన్ నంది అవార్డుకు ఎంపికయ్యారు.ఈమేరకు ఆదివారం హైద్రాబాద్ లో తెలుగుయూనివర్శిటీ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, ఎమెల్సీ,నటుడు అద్దంకి దయాకర్ చేతుల మీదుగా అందజేశారు. గోల్డన్ నందితో కూడిన జ్ఞాపిక,ప్రశంస పత్రాన్ని అందజేశారు. కొన్ని దశబ్ధాలుగా పెట్రో వ్యాపార రంగంలో రాణించడంతోపాటు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఖమ్మం నగరంలో మహిళా ఎంట్రప్రెజర్ గా గత రెండు దశబ్దాలుగా ఆమె పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నాను. పురుషులు నిర్వహించే వ్యాపారంలో ఖమ్మం జిల్లాలో తొలిసారిగా ఐ వో సి డీలర్ షిపు తీసుకొని ఖమ్మం నగరంలో బొనకల్ రోడ్డులో విజయవంతంగా పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నారు. ఆమె భర్త (డా.కూరపాటి వెంకటేశ్వర్లు) డాక్టర్ కావడంతో ఆయన ఆసుపత్రికే పరిమితం కావడంతో ఆమె మేనేజర్ లేకుండానే వ్యాపార లావాదావేవీలను స్వయంగా అని తానే నిర్వర్తిస్తూ మరో 15 మందికి ఉపాధి కల్పిస్తున్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.2001 మున్సిపల్ ఎన్నికల్లో ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా అప్పటి టిడిపి పార్టీ తరుపున పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో అపజయం పొందారు.ఆ తరువాతనే ఆమె వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా రాణిస్తున్నారు.కోవిడ్ సమయంలో ఎంతో మంది బాదితులకు నిత్యావసర సరుకులను అందజేసి సహాయపడ్డారు. ప్రతి ఏటా తమ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తున్నారు. పెట్రో డీలర్స్ అసోసియేషన్ తరుపున కూడా అనేక స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఖమ్మం నగరంలో మున్నేరు వరదల సమయంలో వరద బాదితులకు బ్లాంకెట్లను పెద్ద ఎత్తున్న పంపిణి చేశారు. వృద్దాశ్రమంలో అనాదలకు అవసరం అయ్యే దుప్పట్లను,టవళ్ళను ,ప్లేట్లను కూడా పంపిణి చేశారు.ఐ ఎం ఏ, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ ఇతర స్వచ్ఛంధ సంస్థలు నిర్వహించే అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు.మహిళలకు సంబంధించి జాగృతం చేసే పలు కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. పెట్రోల్ ను పొదుపుగా వాడకం పై అవగాహన కార్య క్రమాలను కూడా నిర్వహించారు.తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి, తెలంగాణ భాష సంస్కృతిక శాఖ, మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ,ఎం జి ఎఫ్ టి వి యజమాన్యాన్నికి కూరపాటి మంజుల ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు.

# యుద్ధం యుద్ధం స్వార్థం

బాగా బలిసిన సామ్రాజ్య వాదం దేశాల మీదపడి దోసుకుంటుంది అంతానాదేఅంటుంది,చుట్టూ ఉన్న బలహీన దేశాలు తలవంచి సలాం చేస్తున్నాయి, రాత్రిపూట ఇళ్లోపడిదోసుకుంటే దొంగలు అంటారు, పగలే ఊరి మీదపడి దోసుకుంటే బందిపోట్లు అంటారు, మరి పగలు రాత్రి తేడా లేకుండా దేశాలమీదపడి దోచుకునేవాళ్ళని ఏమంటారు, బాగా మదమెక్కిన నియంత అంటారు రక్త పిశాచి అంటారు విషపూరిత కుట్రలుచేస్తూ దేశాలమీదపడి మారణహోమంచేస్తూ కొన్ని లక్షలమంది ప్రజల ప్రాణాలు తీస్తూ ప్రపంచ దేశాల అన్నిటికి అశాంతి నిలయం నీవై నీనే శాంతి దూతనంటావు, ఆపై నోబుల్ బహుమతి నాదేనంటావు, నీకునోబుల్ బహుమతి కాదు దానికి ఉల్టా ఏదైనా కనిపెట్టాలి నీవు ఎన్నియుద్దాలుచేసినా నీకాంక్ష తీరేదికాదు నీదాహం ఆరేది అంతకన్నాకాదు , ఎవరిదో వస్తువు ఎవరో కొంటున్నారు మధ్యలో నీవెవరు ఇచ్చాను పర్మీషన్ అంటూ తెగపోజులే కొట్టెస్తున్నావు,కులాలు పోయి మతాలు పోయి ప్రాంతాలు పోయి ఇప్పుడు దేశ దేశాలు తగలిబడిపోతున్నాయి స్వార్థం అనేగుప్పిట నలిగి పోతున్నాయి, పెద్దఅన్నవి కాదు ఒట్టి దద్దమ్మ వని నిరూపిస్తున్నావు, చూపిస్తున్నావు.

## నూతన సిఐ రాఘవేందర్ రెడ్డి ని సన్మానించిన నడికుడ అర్జున్ మాదిగ




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అర్జున్ మాదిగ మహేశ్వరం సిఐ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్టు నడికుడ అర్జున్ మాదిగ తెలియజేశారు

## 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో 5కే రన్ కార్యక్రమము




మంథని,మార్చ్-09 నేటి శుభోదయ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో మున్సిపల్ కమిషనర్ మనోహర్, పాత పెట్రోల్ బంక్ నుంచి బస్ డిపో వరకు 5కె రన్ నిర్వహించారు. అనంతరం 2వ వార్డ్ ఎరుకల గూడెంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి మురుగు కాలువలు శుభ్రం చేయించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్స్ కుర్ర లింగయ్య, నూకల కమల్, ఎరుకల స్రవంతి, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్, మెప్మా సిఓ లావణ్య, మెప్మా ఆర్.పి లు, మున్సిపల్ సిబ్బంది ,తదితరులు ప్రజలు పాల్గొన్నారు.



# ఖమ్మంలో మినీ సరస్ మేళా ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్ డిఏ), సెర్ప్, నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సరస్ ఆజీవికా క్రాఫ్ట్ మినీ సరస్ మేళా" ను ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు.గ్రామీణ మహిళల స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన చేతి పనులు, హస్తకళా వస్తువులు, ఆహార పదార్థాలు తదితర ఉత్పత్తులను ఈ మేళాలో ప్రదర్శనతో పాటు అమ్మకాలకు ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ మహిళలకు ఆర్థికంగా ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమని మేయర్ పేర్కొన్నారు.ఈ మినీ సరస్ మేళా మార్చి 9 నుండి మార్చి 14 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వి.డి.ఓస్ కాలనీ లోని ఆర్గానిక్ రైతు బజారు (ఏసీపీ కార్యాలయం పక్కన) వద్ద నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, మెప్మా సుజాత, డిఆర్డిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఖమ్మం నగర ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి గ్రామీణ మహిళల ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

## చిన్నంబావిలో ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు



చిన్నంబావి మార్చి09:(నేటి శోభదయ):వనపర్తి జిల్లా చిన్నంబావి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై ఎస్ఐ ఎస్. నాగరాజు స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మరియు అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డుపై వెళ్తున్న గూడ్స్ వాహనాలు, ట్రాక్టర్లు మరియు ఇతర వాహనాలను ఆపి, డ్రంక్ అండ్ డ్రైవ్,డ్రైవర్ల లైసెన్సులు,వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా పరిమితికి మించి లోడును రవాణా చేయవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని వాహనదారులకు సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ఎస్. నాగరాజు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

# ఉపాధ్యాయులపై విద్యార్థుల దాష్టికం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులపై దాష్టికం ప్రదర్శిస్తూ దాడులకు పాల్పడుతున్న సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఒక విద్యార్థి ధూమపానం చేస్తూ కేర్ టేకర్ కి కనబడితే ఆ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకువెళ్లాడని కక్షతో పిడిగుద్దులతో దాడి చేయడం జరిగింది. సహ విద్యార్థులు ఆపుతున్న ఆగకుండా దుందుడుకుగా మీదకు వెళ్ళిన సంఘటన లు కనబడుతున్నాయి. మరొక చోట ఒక విద్యార్థిని సెల్ఫోన్తో మాట్లాడుతుండటం గమనించిన ఉపాధ్యాయురాలు క్యాంపస్ లో సెల్ ఫోను నివారించేందుకు ఆమె వద్ద నుండి సెల్ ఫోన్ లాక్కుంటే ఆ విద్యార్థిని దాడికి పాల్పడటం తోపాటు చెప్పరా అని రీతిలో దూషణలో పాల్పడటం జరిగింది. మరొకచోట ఒక విద్యార్థి ఉపాధ్యాయురాలి పెదవులను గాయపరచడం జరిగింది. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు మొగ్గలోనే తుంచి వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి చర్యలు పాల్పడిన విద్యార్థిని విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకరిని చూసి మరొకరు నేర్చుకోక ముందే క్రమశిక్షణలో వారిని ఉంచేందుకు కఠిన చర్యలు ఎంతైనా అవసరం ఉంది మరి.

# దృఢమైన యువత బలమైన భారత్ లక్ష్యంతో "ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో

**క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 09 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారి నేతృత్వంలో నిర్వహించనున్న "ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో" క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణతో పాటు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలతో ప్రారంభమైన "సంసద్ ఖేలో" కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించి బలమైన భారత దేశ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.పాలమూరు పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. 16 సంవత్సరాలు పైబడిన యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.మార్చి 9 నుండి 24వ తేదీ వరకు జట్ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతుందని, అలాగే ఏప్రిల్ 9 నుండి 24వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. కాబట్టి యువకులు మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ద్వారా జట్లు నమోదు చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, మురళి, మల్చం ఇస్నత్, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, మోహన్ సింగ్, లక్ష్మీకాంత్ రెడ్డి, ప్యాట అశోక్, లష్కర్ నాయక్, మహేందర్ రెడ్డి, రాజు, వడ్ల అరవింద్,మఠం ఋషి కేష్,సుధాకర్ అప్పా,క్యామ మహేష్,రాజేశ్వరి,సందీప్ యాదవ్,వినోద్ నాయక్, మహేష్,రఘు గౌడ్,రామకృష్ణ యాదవ్, అనిల్ గౌడ్,ప్రశాంత్ గౌడ్, గజ్జల ప్రవీణ్,బల్ రెడ్డి,భాస్కర్ పటేల్,కొత్త సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలక వర్గానికి సమాచారం ఇవ్వకుండా సమావేశాలు ఏర్పాటు చేస్తారా

**వార్డు సభ్యులు అంటే అంత చిన్నచూపా...**

**వార్డు సభ్యులు లేకుండా సాధారణ సమావేశం**


**జరుపుకున్న కోడిచర్ల తండా సర్పంచ్ శాంతి విష్ణు నాయక్**

**ఉప సర్పంచ్ లేకుండా సభ్యులు లేకుండా 99 రోజుల ప్రభుత్వ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ ఆగ్రహం**

**ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ వార్డు సభ్యులు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 09: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం కోడిచర్ల తండా గ్రామ పాలక వర్గానికి సమాచారం ఇవ్వకుండా సమావేశాలు ఎలా ఏర్పాటు చేస్తారు? ఉప సర్పంచ్ వార్డు సభ్యులు లేకుండా 99 రోజుల ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నిస్తున్నారు కోడిచర్ల తండా డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్...ప్రభుత్వం తీసుకువచ్చిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం తాండాలో పచ్చదనం,పరిశుభ్రత కార్యక్రమం స్థానిక సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇస్తానుసారంగా ఏకపక్షంగా నిర్వహించడం సరికాదని డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ ధ్వజమెత్తారు.అదేవిధంగా వార్డు సభ్యులు సంతోష్ నాయక్ మాట్లాడు : శనివారం కొడిచర్ల తండా గ్రామ పంచాయతీలో సాధారణ సమావేశం కూడా నిర్వహించడం పాలక వర్గానికి సమాచారం ఇవ్వకపోవడం పలు చర్చలకు దారి తీస్తుంది.ఈ సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు,తండా సర్పంచ్ భర్త ఈ సమావేశానికి హాజరై చర్చలు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిపాలనలో సర్పంచ్ భర్త అక్రమ జోక్యం, వార్డు సభ్యులను సమావేశాలకు అనుమతించకపోవడం మరియు అభివృద్ధి పనులు ఆలస్యం మా గ్రామ సర్పంచ్‌గా శ్రీమతి కోర శాంతి ఎన్నికయ్యారు. అయితే గ్రామ పంచాయతీ అధికారిక వ్యవహారాలలో ఆమె భర్త శ్రీ కోర విష్ణు అనవసరంగా జోక్యం చేసుకుంటూ పంచాయతీ పరిపాలనను తన ఆధీనంలో నడిపిస్తున్నాడు.మా సమస్యలు క్రింది విధంగా ఉన్నాయి:




Complaint Regarding Interference in Gram Panchayat Administration

To
The District Collector
Ranga Reddy District, Telangana, India

Subject: Complaint regarding illegal interference of Sarpanch's husband in Gram Panchayat administration and obstruction of Ward Members.

Respected Sir/Madam,

We, the undersigned Ward Members of Kodicherla Tanda Gram Panchayat, Kachiguda Post, would like to bring to your kind notice certain serious irregularities and undemocratic practices taking place in our Gram Panchayat.

The elected Sarpanch of our village is Mrs. Kora Shanti. However, instead of the elected Sarpanch performing her official duties independently, her husband Mr. Kora Vishnu is interfering in all Gram Panchayat matters and unofficially controlling the administration.

1. On the 7th of this month, a Sadharana (General) Meeting and discussion regarding the 99 Days Action Plan were conducted in the Gram Panchayat office. However, Mr. Kora Vishnu did not allow any elected Ward Members to enter the meeting hall or participate in the meeting. The meeting was conducted without Ward Members, which is against democratic Gram Panchayat procedures.
2. Meetings are being conducted in the Gram Panchayat office in the presence of the Sarpanch's husband and other unauthorized persons.
3. Several resolutions passed in Gram Panchayat body meetings are not being provided to Ward Members despite repeated requests.
4. Development works such as Anganwadi Building, DWCRA Mahila Bhavan, borewell works, and dumping yard works were sanctioned and resolutions passed, but foundation dates are repeatedly changed and works have not started.
5. Mr. Kora Vishnu is behaving in a monopolistic manner and interfering in Panchayat administration, preventing development activities.

Therefore, we humbly request you to pass necessary orders to stop the illegal interference of unauthorized persons, ensure that Ward Members are allowed to participate in Gram Panchayat meetings, provide copies of resolutions, and immediately start all sanctioned development works.

Yours faithfully,

Ward Members of Kodicherla Tanda Gram Panchayat

1. V. Santhosh Naik – 1st Ward Member

### 1. వార్డు సభ్యులను సమావేశాలకు అనుమతించకపోవడం:

ఈ నెల 7వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాధారణ సమావేశం (సాధారణ మీటింగ్) మరియు 99 రోజుల ప్రణాళిక గురించి చర్చ జరిగింది. అయితే సర్పంచ్ భర్త శ్రీ కోర విష్ణు ఎన్నికైన వార్డు సభ్యులను సమావేశ మందిరంలోకి అనుమతించకుండా అడ్డుకున్నారు. విషయంపై పాలకవర్గానికి సమాచారం లేకుండా కోడిచెర్ల తండా గ్రామ ప్రభుత్వ 99 రోజుల కార్యక్రమాన్ని ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ శాంతి విష్ణు నాయక్ ఏకపక్షంగా నిర్వహించారని అంతేకాకుండా సర్పంచ్ భర్త విష్ణు నాయక్ పంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు.ఈ విషయంపై డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ మరియు వార్డు సభ్యులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ సమావేశాల్లో వార్డు సభ్యులను తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇప్పటికే సాంక్షన్ అయిన అంగన్వాడీ భవనం, మహిళా భవనం వంటి అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్ నాయక్, వినోద్ నాయక్, లలిత భాస్కర్ నాయక్, బిచ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అత్యాధునికంగా వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు రూ.5.31 కోట్లు**

**ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 09 :షాద్ నగర్ వంద పడకల ఆసుపత్రిని అత్యధిక సదుపాయాలతో, పూర్తిస్థాయి వసతులతో నిర్మాణం చేపట్టబోతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. లింగారెడ్డిగూడెం శివారులోని అలీసాబ్ గూడ వద్ద నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పన కోసం అదనంగా రూ.5.31 కోట్లు ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే శంకర్ స్థానిక సర్పంచ్ వంశీ రాజు, ఉప సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో తన చేతులలో మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈమెల శంకర్ మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా ఆసుపత్రిలో ప్రహరీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మెడికల్ ల్యాండ్రీ, మోడ్రన్ కిచెన్ షెడ్, పార్కింగ్ షెడ్, మార్చురీ భవనం, బయో వేస్టేజ్ నిర్వహణ లను చేపడుతామని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అత్యాధునిక వైద్యం ఇక్కడ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే నిర్మాణం పనులు పూర్తి చేసి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామస్తులు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్ గౌడ్, వార్డు సభ్యుడు మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, మంగలి రమేష్, అరుణ్ కుమార్, మహమ్మద్, గంటల శంకరయ్య, పక్కనే నరేష్, గోద జంగయ్య, ఖదీర్, విగ్నేష్, బాలరాజు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ప్రమాదాలకు నిలయంగా ఓపెన్ కాలువలు

**– అధికారుల తప్పిదమే కారణం అని ప్రజల ఆరోపణలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో వివిధ డివిజన్లలో ఓపెన్ కాలువల వల్ల తరచూ ప్రమాదాల సంభవిస్తున్నాయి. కాలువ నిర్మాణాలు అనేక చోట్ల చేపడుతున్న ఓపెన్ కాలవగానే వాటిని వదిలేయడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. టూ వీలర్ వంటివి కాలువల పడి ఆస్పత్రి పాలైన సంఘటన కూడా అక్కడక్కడ కనబడుతున్నాయి. ఓపెన్ కాలువ లు నిర్మాణం చేపట్టిన భద్రత దృశ్య వాటిని మూసివేసిన బాధ్యత కార్పొరేషన్ అధికారులపై ఎంతైనా ఉంది. చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉంది. ఆయా డివిజన్లలో ఉన్న కార్పొరేటర్లు ఓపెన్ కాలువలు నిర్మాణం చేపట్టిన వాటిని మూసివేసి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఓపెన్ కాలువల రోడ్డు లెవెల్ ఒకే విధంగా ఉండటం వల్ల ఈ ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అధికారులు కార్పొరేటర్లు దీన్ని దృష్టిని సారించాల్సిన అవసరం ఉంది. ప్రమాదాల నుండి ప్రజలను పిల్లలను కాపాడవలసిన అవసరం ఉంది. స్కూల్స్ పక్కన ఓపెన్ కాలువలు ప్రమాదభరితం అవుతున్నాయి. వాటిని మూసియాల్సిన బాధ్యత కూడా ఉంది.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 09 నేటి శుభోదయ :జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ లు సోమవారం పరిశీలించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిపించారు.ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్ లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు.సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు.ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు,ఇతర సామాగ్రికి నష్టం వాటిల్లకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట అగ్నిమాపక శాఖ అధికారి శంకర్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,సిబ్బంది సాత్విక్,విజేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 09 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,డీఆర్డీఓ సాయాగౌడ్,ఆర్డీఓ రాజేంద్రకుమార్,డీపీఓ శ్రీనివాస్,ఆర్మూర్ ఏ.సీ.పీ వెంకటేశ్వర్,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశారదన్ మహారాజ్‌ను వెంటనే విడుదల చేయాలి

**ధర్మ సమాజ్ పార్టీ బీసీ , ఎస్సీ, ఎస్టీ, జెఏసి డిమాండ్**

**విశారదన్ మహారాజ్ అరెస్టుపై ఆగ్రహం**



కేశంపేట, నేటి శుభోదయ :ఖమ్మం జిల్లా వెలగమట్లలో భూదాన్ భూముల సమస్యపై బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ బీసీ, ఎస్సీ , ఎస్టీ, జెఏసి చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం దురదృష్టకరమని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ తీవ్రంగా ఖండించారు.ప్రజల సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. భూదాన్ భూమి బాధితులకు న్యాయం చేయాలని, అలాగే డా. విశారదన్ మహారాజ్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం మరియు పోలీసు అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

## కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన

**డాక్టర్ రవీందర్ నాయక్**

**తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 09 :తెలంగాణ ప్రభుత్వము 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు షాద్నగర్ డివిజన్ కొత్తూర్ మండల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా స్పెషలిస్ట్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి మెగా వైద్య ఆరోగ్య శిబిరం న కు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ గారి చేతుల మీదుగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో హెల్త్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరంలో 6 మంది హైదరాబాద్ నుంచి వచ్చిన స్పెషలిస్టులు మన గ్రామంలో ఉన్న అందరికీ 60 రకాల పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. గర్భవతులకు, చిన్నపిల్లలకు, దంత సమస్యలకు, కంటి చూపుకు, జనరల్ గా సంబంధించిన వ్యాధులకు, మరియు మోకాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులకు సంబంధించిన, బీపీ , షుగర్లకు సంబంధించిన వ్యాధుల గురించి ఇక్కడ ప్రత్యేకంగా చికిత్స చేసి ఫ్రీగా పరీక్షలు చేసి, ఫ్రీగా మందులు అందజేస్తారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మెగా స్పెషలిస్ట్ వైద్యుల క్యాంపును కొత్తూరు మండలంలోని అందరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ తెలియచేశారు. ఇవే పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేయిస్తే ఒక్కొక్కరికి 4,000 నుండి 5000 రూపాయలు ఖర్చు అవుతుందని, అలాంటిది మన పేదల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు ఉచితంగా, క్యాంప్ పెట్టి అన్ని ఫ్రీగా చేయిస్తుందని ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ గారు కొత్తూరు ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంపుకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు మరియు ఓపి పరిశీలించిన తర్వాత డాక్టర్ దీప్తి గారిని వెరీ గుడ్ అని ప్రశంసించారు. ఈరోజు కొత్తూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 410 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో స్త్రీ వైద్య నిపుణులు 88 మందిని పరిశీలించారు అని, 79 మందికి జనరల్ మెడిసిన్ సార్ తో పరీక్షలు నిర్వహించారని, 52 మంది చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారని, 73 మందికి ఆర్థోపెటిక్ డాక్టర్ తో పరీక్షలు నిర్వహించారని, 62 మందికి కంటి పరీక్షలు నిర్వహించరని, 56 మందికి దంత పరీక్షలు నిర్వహించాలని కొత్తూరు డాక్టర్ దీప్తి గారు తెలియజేశారు. మొత్తం ఓపియం 410 లో 40 మందికి కొత్తూరు ఆసుపత్రిలో ల్యాబ్ పరీక్షలు నిర్వహించారని, 210 మందికి బ్లడ్ షాంపులు కలెక్ట్ చేసి కొండాపూర్ ఆసుపత్రి అని, 12 మందికి పాప్ స్మియర్ కలెక్ట్ చేశారని, 64 మందికి ఎన్సీడీ పరీక్షలు నిర్వహించాలని, 31 మందికి రిఫరల్ చేశారు అని డాక్టర్ దీప్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడి తాండ సర్పంచ్ గబ్రు గారు, పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ గారు, కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ గారు, కొత్తూరు ఎంపీడీవో అరుంధతి, గారు, డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ, డాక్టర్ దీప్తి, డాక్టర్ రాజేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేష్, ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు సరిత, ఝాన్సీ, ఉదయ్ కిరణ్, రామ్ నాయక్ , డాక్టర్ నాగమణి, హెల్త్ సూపర్వైజర్ అనసూయ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రెడ్డి , ల్యాబ్ టెక్నీషియన్ శివశంకర్, సీనియర్ అసిస్టెంట్ ఝాన్సీ, ఏఎన్ఎంలు, నవాజ్ మరియు ఆశాలు మొదలగున్నవారు పాల్గొన్నారు..

## ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర కీలకం

**త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు....**

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం....**

**పత్రికారంగం చాలా ప్రత్యేకం....**

**టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

**ప్రెస్ క్లబ్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవం..**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 09 నేటి శుభోదయ :జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల విషయమై జిల్లా కలెక్టర్,అధికారులతో ప్రత్యేక సమావేశమై త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.పత్రికా రంగానికి ఎంతో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వానికి,రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లే వారధి మీడియా నేనని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు.జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్వా గార్డెన్ లో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ,రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ,తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహే ర్ బిన్ హుందాన్,నగర మేయర్ కూరగాయల ఉమారాణి,డిసిసి పట్టణ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి,డిసిసి నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ,నూడా చైర్మన్ కేశవేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,వెల్నెస్ హాస్పిటల్ ఎండీ అసద్ ఖాన్,వెల్నెస్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,రాజకీయ నాయకులు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ నూతన కార్యవర్గం ముఖ్య అతిథులను శాలువా కప్పి,పూల మొక్కలు అందించి ఘనంగా సన్మానించారు.

### టిపిసిసి అధ్యక్షుల చేతుల మీదుగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం.

ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శులు,కార్యనిర్వాహణ కార్యదర్శి,కార్యవర్గ సభ్యులను టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రెస్ క్లబ్ అభివృద్ధికి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి టీపీసీసీ అధ్యక్షులు సూచించారు.

### నూతన కార్యవర్గానికి సన్మానం....

ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ముఖ్య అతిథులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులను ముఖ్య అతిథులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇండ్లు నిర్మించి ఇవ్వాలి....

ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు,డబుల్ బెడ్ రూమ్ ల విషయమై ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ముఖ్య అతిథులకు ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు.

### టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...

.జర్నలిస్టులు లేనిదే రాజకీయ నాయకులు లేరనే సూక్తి నేను నమ్ముతానని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.నా రాజకీయ మార్గంలో ఎందరో జర్నలిస్టులు నాకు ఎంతో సహకారం అందించారని ఈ సందర్భంగా తెలిపారు.భారత రాజ్యాంగశీ ప్రకారం జర్నలిస్టులు ఫోర్త్ పిల్లర్ లు అని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు నిజాయితీగా తెలియజేసే బాధ్యత మీడియాపై ఉందని,ప్రజల సమస్యలను పాలకులకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కొత్త కమిటీ జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.టిపిసిసి నాయకుడిగా కాదు జర్నలిస్టులకు సోదరిడిగా నేను ఉంటానని అన్నారు.జర్నలిస్టుల కష్టాల్లో పాలుపంచుకుంటానని అన్నారు.ప్రతిరోజు ఉదయం వివిధ పేపర్లు చదివితేనే ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారూ.జర్నలిస్టుల వృత్తి ఎంతో గొప్పది అన్నారు.రాజకీయాలు కొంతవరకు కలుషితమయ్యాయి అనే మాట వాస్తవమే.రాజకీయాల్లో మంచి చేసే వారిని ప్రోత్సహించండనీ తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బొమ్మ మహేష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ...జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్య హౌసింగ్ సొసైటీ ద్వారా నామినల్ ప్రైస్తో ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.అతి త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తామన్నారు.టీపీసీసీ చీఫ్,స్థానిక ఎమ్మెల్యేలు సూర్యనారాయణ,భూపతిరెడ్డి మేమందరం కలిసి దశ దిశా నిర్దేశం చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు.రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ...జరలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్య కొత్తదేమి కాదని రూరల్ నియోజకవర్గంలో స్థలం చూసి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అప్పాజెప్పే బాధ్యత తీసుకుంటామన్నారు.కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు అండగా ఉంటుందన్నారు.అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ..మీడియా ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారధి అని వారి సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.జర్నలిస్టుల న్యాయమైన సమస్య ఇళ్ల స్థలాలు గత టిఆర్ఎస్ హయాంలో మాట తప్పారని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వెంటనే ఇల్లాస్థలాలు ఇవ్వాలని కోరారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

### జర్నలిస్టులకు వెల్నెస్ హాస్పిటల్ ఉచిత ఐడి కార్డ్ ల ఆవిష్కరణ.......

వెల్నెస్ హాస్పిటల్ లో జర్నలిస్టులకు ఉచితంగా వైద్యం అందించేలా రూపొందించిన వెల్నెస్ హాస్పిటల్ ఐడి కార్డు లకు సంబంధించి వెల్నెస్ హాస్పిటల్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.జర్నలిస్టులకు అండగా మేముంటామని వెల్నెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అసద్ ఖాన్,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరెడ్డి తెలిపారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.జర్నలిస్టుకే కాకుండా వారి కుటుంబానికి కూడా పూర్తిగా ఉచిత వైద్యం వెల్నెస్ హాస్పిటల్ నుండి అందిస్తాం అన్నారు.

### ఎన్నికైన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి డావవాగ్మారే సుభాష్,కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రాజు,ఉపాధ్యక్షులు బైసా సంగీత,సతీష్ గౌడ్,గోవిందరాజు, సంయుక్త కార్యదర్శి రవీందర్ నాయ క్,ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులు సితారే కృష్ణ,పబ్బ భూమేష్,ఆడెపు నరేంద్ర స్వామి,జి.భాస్కర్ గౌడ్,సందీప్ దేశ్ ముఖ్,కొట్టురు సుదర్శన్,రవి చరణ్ రెడ్డి,తాళ్ళ శ్రీధర్,ప్రీతం రెడ్డి,ఆడెపు శ్రీనివాస్,సిఎస్ జయపాల్,కొక్కు రవి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూ పాల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా,నగర అధ్యక్షులు నగేష్ రెడ్డి,బొబ్బిలి రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,కాటిపల్లి నరేందర్ రెడ్డి,ఖుద్దూస్,వివిధ పార్టీల నాయకులు,జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ముత్యాల సునీల్ అన్న - మమ్మల్ని ఆదుకోండి.

**నిజామాబాదు జిల్లా రూరల్ ప్రతినిధి**

**ఆర్మూర్ రెవిన్యూ డివిజన్**




(నేటిశుభోదయ)మార్చి 09.:మంచన పడ్డం ముత్యల అన్న మా పేదల పెన్నిధి ముత్యల సునీల్ ఆదుకోవలని బాల్కొండలో మంచన పడ్డ రోగుల అర్థనదాలు ఇల ఉన్నాయి. బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలోని గ్రామల్లోని నిరుపేదల ఇళ్లల్లో శుభ మరియు అశుభ కార్యక్రమల్లో నేనున్నాని అండగా ఉండే కాంగ్రెస్ నాయకులు ముత్యల సునీల్ మమ్ముల్ని ముఖ్యమంత్రి సహాయనిది మంజూరు చేయించి ఆదుకోవలని ఇద్దరు రోగులు విజ్ఞప్తి చేస్తున్నరు. ఇశీదుకు సంబంధించిన వివరలు ఇలా ఉన్నాయి. బాల్కొండకు చెందిన అలిశెట్టి రాజరామ్(82) బి.సి. పద్మశాలి స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నివసిస్తున్నారు. శబరిమలైలో కొలువై ఉన్న అయ్యప్ప అంటే మహాభక్తి ఈ అయ్యప్ప ఆలయనికి శబరిమలై 17 వెళ్లడం జరిగింది. ఇందులో మూడు మర్లు సైకిల్ పైన ఒకసారి పాదయత్రను కామరెడ్డి నుండి శబరిమల వెళ్లడం జరిగింది. ఈయనకు నడక అంటే మహా ఇష్టం సైకిల్ సవారీ అంటే నా ఇష్టం ఇందులో భాగంగా జనవరి నెలలో 41రోజుల అయ్యప్ప దీక్ష చేస్తూ ఉండగా చివరి రోజున కామరెడ్డిలో ఉన్నటువంటి అయ్యప్ప ఆలయనికి సైకిల్ పై బయలుదేరాడు. ఎలాగో కామరెడ్డి చేరుకొనేసరికి సాయంత్రం 4 గంటల కాగ ఒక హోటల్లో టీ తాగి కామరెడ్డి అయ్యప్ప ఆలయం రోడ్డులో వెళ్తు ఉండగా సడన్ గా కళ్ళు తిరిగి పడిపోవటంతో తుంటి కాలు ఎముక విరిగి పోవడంతో అయ్యప్ప భక్తులు రాజరాం కుటుంబనికి సమాచారం ఇవ్వగ నిజామాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించడంతో లక్ష రూపాయల వరకు ఖర్చుకాబడింది. ప్రస్తుతము నడవలేని స్థితిలో మంచన పడడం వల్ల సొంత ఇంటిని కాదని ప్రస్తుతశీ హరిజన కులనికి చెందిన ఇంటి యజమని సురేష్ ఇంట్లో రాజరాం భార్యతో కిరాయిగా ఉంటున్నరని తెలుసుకున్న బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావుతో పాటు మరో దినపత్రిక స్థానిక విలేఖరి సూత్రవే సంతోష్ కుమార్ తో కలిసి శనివారం రోజున అలిశెట్టి రాజరామ్ నివసిస్తున్న ఇంటికి వెళ్లడం జరిగింది. అలిశెట్టి రాజరామ్ మంచంపై కదలలేని స్థితిలో పడి ఉండడం ఇద్దరు అవాక్కయ్యరు. ఇదీ ఇలా ఉండగా స్థానిక నెహ్రూనగర్ కాలనీలో నివసిస్తున్న ముదిరాజ్ కులనికి చెందిన శ్రీమతి రాజవ్వ(70)భర్త సోమాజి నడ్పన్నను చూసుకునే వారు లేక చింతించి చనిపోయరు. కుమారుడు గల్ఫ్ లో ఉద్యోగం చేస్తు ఉండగా రాజవ్వకు ఉన్నపలంగా చేతులు కాళ్లు పడిపోవడంతో మంచాన పడి ఉన్నారు. ఇది వరకే ముఖ్యమంత్రి సహాయనిధికి మంజూరు గురించి 2024లో పంపించగా ఇంతవరకు మంజూరు కాలేదు. దీంతో కూడ ఆమె మరి నడవలేని, లేవలేని స్థితిలో మంచానికి పరిమితమై ఉంటుంది. ఈమె పరిస్థితి చూసి కూడ నరసింహారావు మరియు శతవే సంతోష్ కుమార్ చలించిపోయారు. మీరు గత 30 సంవత్సరాలు నుండి బాల్కొండ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న నిరుపేదలకుతో పాటు ఆయ కుటుంబల్లో శుభకార్యలకు హాజరవుతూ ప్రజల సంక్షేమం దృశ్య ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకోటనే ఉన్నారు. పైగ 2020లో మహమ్మరి కోవిడ్ రోజుల్లో కూడ జాతీయ రహదారి అయిన హైదరాబాదు నుండి కాశ్మీర్ వెళ్ళే జాతీయ రహదారిపై కాలినడకన వెళ్లే బాటసారిలకు మార్చి నుండి ఏప్రిల్ నెల వరకు ప్రతిరోజు అల్పాహారము భోజనలు చపాతీలు బాటసారులకు ఇస్తూ సేవలు చేసుకున్నరు. ఈ విషయం వివిధ పత్రికల్లో మీడియ ద్వార సామాజిక మధ్యంలో ప్రచారం కూడ జరిగింది. అలిశెట్టి రాజరామ్ (82)మరియు రాజవ్వ(70)ఇద్దరు కూడ వైద్య ఖర్చులుకు పెట్టిన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకుని ఉన్నారు. వీరిద్దరి దరఖాస్తులు ఏ దిశలో ఉన్నాయో వెంటనే మంజూరు చేయించి ఇవ్వలని బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావుతో పాటు మరో దినపత్రిక స్థానిక విలేఖరి సూత్రావే సంతోష్ కుమార్, ముత్యల సునీల్ అన్నకు విజ్ఞప్తి చేయడం జరిగిందిన్నారు.

## ఆపద మిత్ర వాలంటీర్లకు ఈ నెల 11న శిక్షణా కార్యక్రమం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 09 నేటి శుభోదయ :ఆపద మిత్ర వాలంటీర్లకు ఈ నెల 11వ తేదీన న్యాక్ భవనంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని డీఆర్డీఓ సాయాగౌడ్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని,ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని అన్నారు.శిక్షణలో పాల్గొన్న ఆపద మిత్ర వాలంటీర్లకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా అదే రోజు సాయంత్రం సర్టిఫికెట్స్,ఐ.డీ కార్డులు,హ్యాండ్ బుక్ లు అందజేయడం జరుగుతుందన్నారు.ఆపద మిత్ర వాలంటీర్లు అందరూ ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు.

## ప్రభుత్వ ఆదేశాలతో నాలుగోవ రోజు ప్రజాపాలన- ప్రగతి ప్రణలిక కార్యక్రమం

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**





(నేటి శుభోదయం)మార్చి 09.:భీంగల్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మరియు ప్రజాపాలన- ప్రగతి ప్రణళిక కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 5ని రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పట్టణ చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు5కే రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరియు పట్టణంలో గల అర్బన్ పార్క్ లో చేపట్టిన కంపోస్ట్ ఎరువు తయారీ విధానన్ని చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే శంకర్

**99 రోజుల ప్రజా పాలనలో భాగంగా వైద్య శిబిరం గర్భిణీలు, పిల్లలకు ఉచిత వైద్య సేవలు 60 రకాల పరీక్షలతో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం**



కేశంపేట, నేటి శుభోదయ :నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా విద్య మరియు వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంకర్, గ్రామ సర్పంచ్ సంతోష చేతుల మీదుగా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని, ముఖ్యంగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ మెగా వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని




రోగులను పరీక్షించారు. మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ అమృత మహిళలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించగా, డాక్టర్ ఆరిఫ్ ఖాన్ పిల్లల వైద్య సేవలు అందించారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ఉమామహేశ్వరి, ఎముకల వైద్య నిపుణురాలు డాక్టర్ సుష్మా శ్రీ, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రతిభ, జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.ఈ శిబిరంలో మొత్తం 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, దంత సమస్యలు, కంటి సమస్యలు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నికిత, హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు, ఎంఎల్హెచ్‌పీ వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, స్టాఫ్ నర్సులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారుల డైరీ ఆవిష్కరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 09 నేటి శుభోదయ :నిజామాబాద్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉంటూ మరణించిన రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ కుటుంబానికి 75 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అతిథులు అందజేశారు.ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ....ప్రభుత్వ యంత్రాంగంలో రెవెన్యూ విభాగం వెన్నెముక వంటిది.ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ మీరు అందిస్తున్న సేవలు అభినందనీయం.రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు మా దృష్టికి వచ్చాయి,వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరిస్తాం. రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో మీ పాత్ర మరింత పెరగాలి. టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ....రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేస్తుంటారు. ముఖ్యంగా సంక్షేమ



పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీ పాత్ర కీలకం.ఉద్యోగుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది.పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు,ఇతర సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుంది.మీరు నిబద్ధతతో పనిచేయండి,మీ వెనుక ప్రభుత్వం ఉంటుంది.ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ అధికారుల సహకారం ఎంతో ఉంది.డైరీ ఆవిష్కరణ ద్వారా మీ ఐక్యతను చాటడం సంతోషకరం.అధికారుల సమస్యల పరిష్కారానికి నేను వ్యక్తిగతంగా కృషి చేస్తాను.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘాల నాయకులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తమే కీలకం : సైబర్ క్రైమ్ డీఎస్పీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటమేనని సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అన్నారు. కిన్నెర నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా నుండి డబ్బు పోతే, వెంటనే బ్యాంక్‌కు సమాచారం అందించి ఖాతాను స్తంభింపజేయాలని తెలిపారు.అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకపోవడం, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం, వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకపోవడం ద్వారా ఆన్‌లైన్ మోసాలను అరికట్టవచ్చని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లయితే, వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ స్టాకింగ్, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్ మోసం, డిజిటల్ అరెస్ట్,వ్యాపార పెట్టుబడి,లోన్ యాప్, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు, పిఎం కిసాన్ యోజన ఏపికే, బెట్టింగ్ యాప్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, 1930, ఎన్ సి ఆర్ పి పోర్టల్ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబర్ నేరాలపై విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఇందోల్ భూవివాదంపై స్పందించిన సర్పంచ్

**సదరు భూమి డ్వాక్రా మహిళ భవనానికి కేటాయింపు**




వరంగల్ ప్రతినిధి మార్చి 9 నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలం ఇందోల్ గ్రామంలో నెలకొన్న భూవివాదంపై గ్రామ సర్పంచ్ కడిచెర్ల చంద్రకళ సోమవారం స్పందించారు. ఇందోల్ గ్రామంలోని సర్వే నెంబర్ 102లోని 500 స్క్వేర్ ఫీట్స్ స్థలాన్ని గ్రామ వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, ఎంపీఓ, ఎంపీడీవో గార్ల అంగీకారం మేరకు సదరు స్థలాన్ని డ్వాక్రా మహిళా భవన నిర్మాణానికి కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదన్నారు. గ్రామ వార్డు సభ్యులు, కార్యదర్శి ఎంపిఓ, ఎంపీడీవో ఏకగ్రీవ తీర్మానంతో డ్వాక్రా మహిళా భవనానికి అట్టి స్థలం కేటాయించినట్లు సర్పంచ్ చంద్రకళ తెలిపారు. ఇట్టి విషయంపై ప్రభుత్వ అధికారులు పూర్తి వివరాలు సేకరించాలని అందులో తమ తప్పు ఉన్నట్లయితే తమపై ఎలాంటి చర్యలు తీసుకున్న తమకు సమ్మతమేనని సర్పంచ్ చంద్రకళ తెలిపారు. ఇట్టి భూమిపై అధికారులు సర్వే నిర్వహించాలని కోట్ పల్లి తహసిల్దార్ ను ఎంపీడీవో కోరినట్లు తెలిపారు. తాను గత వారం రోజులుగా తాను ఊరిలోనే లేనని, ప్రస్తుతం తాను శ్రీశైలంలో ఉన్నానని అయినప్పటికీ కొంతమంది పని కట్టుకొని తనతో పాటు తన కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్

## మైనారిటీ రెసిడెన్షియల్,మోడల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్

**కేర్ టేకర్ అనుచిత ప్రవర్తనపై విద్యార్థినులు,సిబ్బంది ఫిర్యాదు**

**విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 09 నేటి శుభోదయ :బాల్కొండ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని,మోడల్ స్కూల్ లను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.స్టోర్ రూమ్,కిచెన్ తదితర వాటిని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ కేర్ టేకర్ ఎం.వీణ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ,తమతో అనుచితంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థినులు,సిబ్బంది కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.దీంతో కలెక్టర్ విద్యార్థినులతో ప్రత్యేకంగా భేటీ అయి,పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కేర్ టేకర్ రెగ్యులర్ గా విధులకు హాజరు కారని,తమ బాగోగుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని,మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని,హాస్టల్ లో నీటి కొరత తీవ్ర స్థాయిలో నెలకొని ఉన్నప్పటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని,కేర్ టేకర్ అసంబద్ధ వైఖరి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని బాలికలు ముక్త కంఠంతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.సదరు కేర్ టేకర్ తమను కూడా పరుష పద జాలాలతో దూషిస్తూ,అనుచితంగా ప్రవర్తిస్తున్నారని మోడల్ స్కూల్ సిబ్బంది సైతం కలెక్టర్ ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు.దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్,మోడల్ స్కూల్ కేర్ టేకర్ వీణ తీరుపై తక్షణ విచారణకు ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జీ.ఈ.సీ.ఓ భాగ్యలక్ష్మి,ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు విచారణ జరిపి నివేదిక సమర్పించారు.వారి నివేదిక ఆధారంగా కేర్ టేకర్ వీణను విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని,విద్యార్థుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.మోడల్ స్కూల్ లో నీటి కొరతను శాశ్వతంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.అంతకుముందు కలెక్టర్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి సిబ్బంది హాజరును పరిశీలించారు.పదవ తరగతి గదిని సందర్శించి,విద్యార్థినులకు గణితంలో పలు ప్రశ్నలు వేసి,వారి అభ్యాసనా సామర్థ్యాలను అంచనా వేశారు.సరైన సమాధానాలు చెప్పిన బాలికలను అభినందిస్తూ,చాక్లెట్ బాక్సులు అందజేశారు.పరీక్షలు సమీపించినందున ఏకాగ్రతతో చక్కగా చదువుకోవాలని,కేవలం పాస్ మార్కులు కాకుండా అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించాలని స్ఫూర్తి కలిగించారు.గతేడాది 100 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యిందని ప్రిన్సిపాల్ తెలుపగా,ఈసారి కూడా శత శాతం ఫలితాలు వచ్చేలా విద్యార్థినులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.తాను మరోమారు ఆకస్మిక తనిఖీకి వస్తానని,పాఠశాల నిర్వహణను మరింతగా మెరుగుపరచాలని అన్నారు.



## పార్లమెంటులో పలు సమస్యలను లేవనేత్తిన ఎం పి వద్ధిరాజు రవిచంద్ర




న్యూఢిల్లీ, హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: మనం 'వికసిత భారత్ - 2047' దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ ప్రయాణంలో పర్యావరణ శాఖ అంటే కేవలం అనుమతులిచ్చే ఆఫీసు మాత్రమే కాదని,ఇది మన దేశాభివృద్ధికి ఒక 'దిక్సూచి' లాంటిదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అంతర్జాతీయ సోలార్ అలయన్స్, గ్లోబల్ బయోఫ్యూయల్స్ అలయన్స్‌లో భారత్ చూపిస్తున్న నాయకత్వాన్ని అభినందించారు. పర్యావరణం,అడవుల పరిరక్షణపై రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. పారిస్ ఒప్పందం లక్ష్యాలను చేరుకోవడంలో జీ-20 దేశాలలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు.దేశానికి బొగ్గు, విద్యుత్తును అందిస్తూ వెలుగులు నింపుతున్న రాష్ట్రం తమ తెలంగాణ అని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి చెందడం ఎలాగో మాకు తెలుసు అని ఎంపీ పేర్కొన్నారు.సుస్థిర మైనింగ్ కోసం తమ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెంలో నెలకొన్న చారిత్రాత్మక సింగరేణి కాలరీస్ (ఎస్ సిసిఎల్ ) కు నిలయమని ఎంపీ రవిచంద్ర తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసం ఉన్న 'పరివేష్ 2.0' పోర్టల్‌ను మరింత సులభతరం చేయాలని ఆయన కోరారు. ఇది కేవలం అనుమతులకే పరిమితం కాకుండా, మైనింగ్ పూర్తయ్యాక ఆ భూములను మళ్లీ అడవులుగా మార్చే సాంకేతిక సాయం కూడా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర కోరారు. మిషన్ లైఫ్ అనేది ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిందని, దీని ఉపయోగాలు గిరిజన ప్రాంతాలకు కూడా చేరాల్సి ఉందన్నారు. పర్యావరణానికి మేలు చేసే 'నేచర్ బేస్ట్ ప్రోడక్ట్స్', సుస్థిర ఇంధనాలపై పరిశోధన చేసే సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఎంపీ వద్దిరాజు కేంద్రానికి సూచించారు.దీనివల్ల మన యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.ఈ సందర్భంగా 'తెలంగాణకు హరితహారం' పథకం గురించి చెప్పాల్సిన బాధ్యత తనప్ ఉందని,ఈ కార్యక్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి విజయవంతంగా అమలు చేరడంతో అడవుల శాతం 7 శాతం పెరిగిందని,ఇది దేశానికే ఒక ఆదర్శ నీయమన్నారు.

- కాంపా నిధులు రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా సకాలంలో విడుదల చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగూడెం, మణుగూరు వంటి అటవీ ప్రాంతాల్లో క్రూర మృగాల వల్ల వ్యవసాయానికి,రైతులకు నష్టం జరుగుతున్నదని, దీనిని అరికట్టడానికి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. పర్యావరణం అనేది అభివృద్ధికి అడ్డుగోడ కాకూడదని,అది ఒక మార్గదర్శిగా ఉండాలని ఎంపీ రవిచంద్ర సూచించారు.కొత్తగూడెంలో ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రైల్వే డివిజన్ వంటి ప్రాజెక్టుల విషయంలో పర్యావరణాన్ని కాపాడుతూనే పనులను వేగవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు."అడవులను కాపాడుకుందాం, అందులో నివసించే ప్రజలను గౌరవిద్దాం"అని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ రవిచంద్ర నలహానిచ్చారు.వర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల తెలంగాణ ఒక వింతైన, భయంకరమైన సమస్యను ఎదుర్కొంటున్నదన్నారు. రాష్ట్రంలో కోతులు గ్రామాలపై, పంట పొలాలపై దాడులు చేస్తున్నాయని, రైతులు కష్టపడి పండించిన కూరగాయలు, పూలు, పండ్ల తోటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో రైతాంగం ఆర్థికంగా నష్టపోతున్నదని చెప్పారు. కోతులు ఇళ్లలోకి చొరబడి పసిపిల్లలపై దాడులు చేస్తున్నాయని, కోతులు కరవడం వల్ల పిల్లలు తీవ్ర గాయాల పాలవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇళ్లలో ఉండాలన్నా, బయట తిరగాలన్నా ప్రజలు భయాందోళనతో గడుపుతున్నారని చెప్పారు.ఇది కేవలం రాష్ట్ర సమస్య మాత్రమే కాదని,కేంద్ర ప్రభుత్వం దీనిని ""వన్యప్రాణి-మానవ ఘర్షణ""కింద గుర్తించాలని ఆయన సూచించారు.కోతుల పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.అడవుల్లో వాటికి కావాల్సిన ఆహారం లభించేలా 'ఫల వృక్షాలను' నాటేందుకు కాంపా నిధులను మళ్లించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు, ప్రజల ప్రాణాలు ,రైతుల పంటలను కాపాడటం కూడా ఈ మంత్రిత్వ శాఖ బాధ్యతని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.


## జగదాంబ మాత ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్,షబ్బీర్ ఆలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 09 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీ చౌరస్తా ప్రాంతంలో నూతనంగా నిర్మించిన జగదాంబ మాత ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ....నిజామాబాద్ నగరం గంగా-జమున తహజీబ్‌కు నిదర్శనం.ఇక్కడ అన్ని మతాల ప్రజలు సోదరభావంతో మెలగడం గర్వకారణం.జగదాంబ మాత ఆలయ నిర్మాణం భక్తుల చిరకాల కోరిక.ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా,సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలవాలి.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి,ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు కట్టుబడి ఉంది.ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ....ఇందూరు గడ్డపై జగదాంబ మాత ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.ఆలయాల నిర్మాణం మన సంస్కృతిని,సంప్రదాయాలను భావితరాలకు అందిస్తుంది.అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ కృషి చేస్తాము.మత సామరస్యానికి పుట్టినిల్లు మన నిజామాబాద్.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం,అమ్మవారిని దర్శించుకోవడం మనసుకి ఎంతో తృప్తినిచ్చింది.భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆలయ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం అని ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పట్టణ మేయర్ ఉమారాణి,కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు

**జర్నలిస్టుల పక్షాన పోరాడుతుంది త్వరలో భారీగా రాష్ట్ర మహాసభలు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



హైదరాబాద్, మార్చి 09: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదే అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. సోమవారం హైదరాబాద్ లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్, పలువురు జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరికి మామిడి సోమయ్య సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫెడరేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని స్పష్టం చేశారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాల్లో పర్యటించి సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని జిల్లాల మహాసభలు త్వరితగతిన పూర్తి చేసి త్వరలో రాష్ట్ర మహాసభ భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.